తెలంగాణ


తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :232 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 05 గురువారం డిసెంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur

### ఢిల్లీ సరిహద్దుల్లో

## ఉద్రిక్త పరిస్థితులు

సంభల్‌కు బయల్దేరిన రాహుల్, ప్రియాంక గాంధీ

అడ్డుకున్న పోలీసులు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్ లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు.

వివరాలు 2లో

## ఎవరీ నారాయణ్ సింగ్ చౌరా..?

సుఖ్‌బీర్ సింగ్ బాదల్ కాల్పులపై ఘటనపై నిందితుడి గుర్తింపు

**అమృత్‌సర్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

శిరోమణి అకాలీ దళ్ చీఫ్, పంజాబ్ మాజీ డిప్యూటీ సీఎం సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై ఓ దుండగుడు ఇవాళ కాల్పులు జరిపిన విషయం తెలిసిందే.

వివరాలు 2లో



### ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా

# హైదరాబాద్



● ఏషియా పసిఫిక్ జోన్లో రెండో సెంటర్ ● హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ● తెలంగాణలో పెట్టుబడులకు కుదిరిన ఒప్పందం ● గూగుల్‌తో సీఎం రేవంత్ రెడ్డి కీలక ఒప్పందం ● సీఎం రేవంత్ నివాసంలో కంపెనీ ప్రతినిధి బృందం భేటీ ● డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజ ● గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా ఉంది ● ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ మేటి ● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ ప్రభుత్వం దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ని హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా, ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత

వివరాలు 2లో



## కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

చరిత్ర చెరిపేస్తున్నారంటూ సీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ తల్లిని మూర్తీభవించిన స్త్రీగా రూపొందించారని.. ఆయనపై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే చరిత్ర క్షమించదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చరిత్రను చెరిపేసేందుకు యత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భరతమాత రూపాన్ని వాజ్‌పేయీ అధికారంలోకి రాగానే మార్చలేదని గుర్తు చేశారు. 'దేశంలో ఎన్నో చోట్ల అధికార మార్పిడి జరిగింది. తెలుగుతల్లి విగ్రహ రూపం మారలేదు. కన్నడమాత విగ్రహం రూపు మారలేదు. కానీ, ఈ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారు.

వివరాలు 2లో



## వీడిన ఉత్కంఠ..

## మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్


అధికారికంగా ప్రకటించిన మహారాష్ట్ర బీజేపీ చీఫ్

నేడు సీఎంతో పాటు ఇద్దరు ఉప ముఖ్యమంత్రుల ప్రమాణం

**ముంబయి, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై గత కొంతకాలంగా నెలకొన్న ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్ గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. బుధవారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ సమావేశంలో మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ పేరును ఖరారు చేశారు.

వివరాలు 2లో




## సౌత్ కొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం

మంగళవారం రాత్రి ఎమర్జెన్సీ విధించిన ప్రెసిడెంట్

**సౌత్ కొరియా, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

సౌత్ కొరియాలో మంగళవారం ఉన్నట్టుండి ఎమర్జెన్సీ విధించిన ప్రెసిడెంట్ యూన్ సుక్ యోల్ పై అక్కడి ప్రతిపక్షాలు అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఎమర్జెన్సీ విధింపును తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్లు సమాచారం. పార్లమెంట్ లో ప్రతిపక్షానికే మెజారిటీ ఉండడంతో అభిశంసన తీర్మానం నుంచి ప్రెసిడెంట్ యోల్ గట్టెక్కే సూచనలు కనిపించడంలేదని సౌత్ కొరియా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ తీర్మానంపై శుక్రవారం పార్లమెంట్ లో ఓటింగ్ జరుగుతుందని, ఆ లోపే అధ్యక్షుడు పదవి నుంచి దిగిపోయే సూచనలు కనిపిస్తున్నాయని అంటున్నారు.

వివరాలు 2లో




### గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక

## చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది.

వివరాలు 12లో



### పీఎస్ఎల్వీ సీ59

## ప్రయోగం వాయిదా

సాంకేతిక లోపం తలెత్తడంతో నిర్ణయం

**శ్రీహరికోట,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

పీఎస్ఎల్వీ సీ59 ప్రయోగం వాయిదా పడింది. శ్రీహరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఇవాళ నింగికి ఎగరాల్సిన ప్రోబా3 స్పేస్‌క్రాఫ్ట్‌లో సాంకేతిక లోపం తలెత్తింది. దీంతో ప్రయోగాన్ని రేపటికి వాయిదా వేస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది. గురువారం సాయంత్రం 4.12 నిమిషాలకు ప్రయోగం ఉంటుందని ఇస్రో చెప్పింది. కృత్రిమ సూర్య గ్రహణాన్ని సృష్టించడం ద్వారా భానుడి గుట్టు విప్పేందుకు ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3 మిషన్ శాటిలైట్లను ఇస్రో నింగిలోకి పంపుతున్నది.

వివరాలు 12లో



## రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

నా ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే తప్పుడు కేసులు

తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు

హైకోర్టులో హరీశ్‌రావు క్వాష్ పిటిషన్

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

పంజాగుట్ట పోలీస్? స్టేషన్?లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలంటూ హరీశ్?రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతో చేసిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని, ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, అరెస్ట్ చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని పిటిషన్‌లో కోరారు. సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ పంజాగుట్టలోని నాగార్జున సర్కిల్‌లో కార్యాలయం తీసుకొన్నారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు

వివరాలు 12లో



## కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

బీఆర్ఎస్ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. బుధవారం మధ్యాహ్నం విధులను అడ్డగించి.. బెదిరించారని ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. కౌశిక్ రెడ్డితో పాటు మరో ఇరవై మందిపై కేసు నమోదైంది. తన ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నారని కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వెళ్లారు. ఆయన వచ్చే సమయానికి సీఐ బయటకు వెళ్తున్నారు.

వివరాలు 12లో



తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## పుష్ప2తో దేశమంతా ఊగిపోతోంది..

# ఎందుకీ క్రేజ్?

సినిమా అత్యంత ప్రభావవంతమైన మాధ్యమం. ప్రాధమికంగా ఇది వినోద ప్రధానమైనది. కానీ, దేశ రాజకీయ, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు సినిమా అద్దం పడుతుంది. ఒక దేశ సంస్కృతి, ప్రజల జీవన పరిస్థితులకు దర్పణం. కాలానికి అనుగుణంగా, ప్రేక్షకుల అంచనాలకు తగ్గట్టుగా సినిమాలు రూపొందుతాయి. అన్ని రంగాల మాదిరిగానే సినీ రంగంలో కూడా జనరేషనల్ షిఫ్ట్ ఉంటుంది. దానిని అందుకున్న వారే విజయవంతమవుతారు. ఇప్పటి వరకు మనం రెండు రకాల సినిమాలను చూశాం. అవి వాస్తవిక చిత్రాలు, కాల్పనిక చిత్రాలు. వీటినే ఆర్ట్ సినిమా, కమర్షియల్ సినిమా అని అంటుంటాం. ఇక, ప్రపంచానికి ఇండియన్ సినిమా అంటే బాలీవుడ్. కానీ ఇప్పుడు ఆ చిత్ర పరిశ్రమ ప్రతిష్ట మసకబారుతోంది. దానికి కారణం దక్షిణాది సినిమాల ప్రభావం. భారీ తనంలో హిందీ సిని మా తక్కువేమీ కాదు..కానీ ప్రేక్షకులను మెప్పించటంలో విఫలమవుతున్నాయి. ఏడాదికి ఒకటి రెండు మినహా ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. కాగా, తాజాగా ప్రేక్షకుల ముందుకు వస్తున్న తెలుగు సినిమా పుష్ప2పై దేశ వ్యాప్తంగా ఊహకందని అంచనాలు నెలకొన్నాయి. దక్షిణాది రాష్ట్రాలే కాదు.. బీహార్ సహా యావత్ ఉత్తర భారతదేశం అల్లు అర్జున్ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హిందీ వెర్షన్ అడ్వాన్స్ బుకింగ్‌లో 24 గంటల్లోనే లక్ష టికెట్స్ అమ్ముడయ్యాయంటేనే దీని క్రేజ్ ఏమిటో అర్థమవుతోంది. తెలుగు రాష్ట్రాల్లో అయితే బుకింగ్ ఓపెన్ అయిన గంటలోనే ఫస్ట్‌డే టికెట్స్ మొత్తం అమ్ముడయ్యాయి. ఇలా తెలుగు రాష్ట్రాల్లో నే కాదు సౌత్ నార్త్ ఓవర్సీస్ లో ఏ సెంటర్ చూసినా పుష్ప 2 రికార్డులు ఇపుడు హాట్ టాపిక్. 670 కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ అయింది. ఆడియో రైట్స్, డిజిటల్ రైట్స్, ఓటిటి రూపంలో 400 కోట్లు వచ్చినట్టు ఇండస్ట్రీ టాక్. ఇప్పటి వరకు ఏ తెలుగు సినిమా కూడా ఈ రేంజ్ లో బిజినెస్ చేయలేదు . దాదాపు 1060 కోట్ల బిజినెస్ తో సరికొత్త ట్రెండ్‌ని సెట్ చేస్తోంది. సుమారు 12 వేల 500పైగా థియేటర్లలో విడుదలకాబోతంది. ప్రపంచ వ్యాప్తంగా మొదటి రోజే దాదాపు 55 వేల వేల షోస్ పడుతున్న మొట్టమొదటి తెలుగు సినిమా పుష్ప 2 కావడం విశేషం. 80 దేశాల్లో ఆరు భాష ల్లో ఈ సినిమా రిలీజ్ కానుంది. ఫస్ట్ డే కలెక్షన్ ప్రపంచ వ్యాప్తంగా 250- 270 కోట్లు ఉంటుందని బాక్సాఫీస్ పండితుల అంచనా.

ఈ నెల 5న 'పుష్ప'రాజ్ థియేటర్స్‌లో అడుగుపెడుతున్నాడు. పుష్పతో పాన్ ఇండియా ఇమేజ్ సొంతం చేసుకున్న అల్లు అర్జున్ ఆ చిత్రం ద్వారా జాతీయ ఉత్తమ నటుడు అవార్డు కూడా గెలుచు కున్నారు. ఆ తరంలో ఎన్టీఆర్, ఏఎన్నార్, శోభన్ బాబు, చిరంజీవి, ఈ తరంలో ఏ తెలుగ హీరో ఆ అవార్డు దక్కించుకోలే కపోవటం గమనార్హం. పుష్ప రాజ్ పాత్ర ద్వారా అల్లు అర్జున్‌కు వచ్చిన క్రేజ్ ఇప్పుడు ఈ సినిమాకు ఈ స్థాయిలో రెస్పాన్స్ రావటానికి ఒక కారణం. అలాగే బాలీవుడ్ సినిమాల పట్ల ఉత్తారాది ప్రేక్షకులలో నెలకొన్న స్తబ్ధత మరో కారణం. .నిజానికి ఈ క్రేజ్ ఊహించనిదేమీ కాదు. చేతిలో చిల్లిగవ్వ లేని దశనుంచి వ్యవస్థను శాసించే స్థాయికి ఎదిగే పాత్ర పుష్ప రాజ్ . సహజంగా ఇలాంటి రోల్స్‌లో ప్రేక్షకులను ఆకట్టుకునే హీరోయిక్ అండ్ ఎమోషనల్ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. సగటు సినిమా అభిమాని కోరుకునేది ఇదే. ఇలాంటి పాత్రలు..సినిమాలు ఇప్పుడు బాలీవుడ్ లో కరువయ్యాయి. వాటి కోసం ప్రేక్షలు మోహం

వాచిపోయి ఉన్నారు. ఈ గ్యాప్ ని దక్షిణాది సినిమా బర్తీ చేస్తోంది. అందుకే భాషా బేధం లేకుండా ఉత్తరాది వారు కూడా వాటిని ఆదరిస్తున్నారు. టైగర్ ష్రాఫ్, అక్షయ్ కుమార్ వంటి మాస్ హీరోలు యాక్షన్, రొమాన్స్‌తో అలరించినా .. వారి పాత్రల్లో సగటు భారతీయ సినిమా హీరో పడే కష్టాలు, కన్నీళ్లు కనిపించవు. దీనికి భిన్నంగా పుష్పలో అల్లు అర్జున్, కేజీఎఫ్ లో యష్ ధరించిన పాత్రలను చూడవచ్చు. వారు ప్రేక్షకుడిని సరిగ్గా ఎక్కడ కొట్టాలో అక్కడ కొట్టారు. ఆయా పాత్రలు రోజువారీ ప్రేక్షకులు తమను తాము చూసుకునేలా ఉంటాయి. పుష్ప: ది రైజ్‌లో, అల్లు అర్జున్ సెల్ఫ్ మేడ్ క్యారెక్టర్ అటువంటిదే. అతని అక్రమార్జన, తిరుగుబాటు వైఖరి, లోతైన భావోద్వేగం 'రాగ్స్ టు రిచ్స్' ఫార్ములాకు తిరిగి జీవం పోసాయి. పుష్ప 2 దీనిని నెక్ట్స్ లెవెల్‌కు తీసుకువెళుతుందని హామీ ఇచ్చింది.

## ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా

# హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ కావడం విశేషం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ అనేది ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్ . ఈ సేఫ్టీ సెంటర్ అధునాతన భద్రతతో పాటు ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రీసెర్చర్లకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ సేఫ్టీ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ సంస్థ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో నిర్మిస్తోందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. దాంతో హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఈ సేఫ్టీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గూగుల్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో హైదరాబాద్ మరోసారి ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని ఈ సందర్భంగా హాన్సెన్ అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో అయిదు ఫేమస్ టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని' చెప్పారు. హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల యూఎస్ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. గూగుల్ తో జరిగిన ఒప్పందంతో డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అవకాశం ఉంటుందని, సైబర్ సెక్యూరిటీ కార్యక్రమాలలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

## ఢిల్లీ సరిహద్దుల్లో

# ఉద్రిక్త పరిస్థితులు

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

# ఎవరీ నారాయణ్ సింగ్ చౌరా..?

మొదటిపేజీ తరువాయి

గన్‌తో ఫైర్ చేసిన అతన్ని నారాయణ్ సింగ్ చౌరాగా గుర్తించారు. అతను మాజీ ఖలిస్తానీ మిలిటెంట్. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం వద్ద సేవాదార్ విధులు నిర్వర్తిస్తున్న సుఖ్‌బీర్‌పై నారాయణ్ సింగ్ కాల్పులు జరిపాడు. గతంలో అకాల్ ఫెడరేషన్ చీఫ్‌గా చేశాడతను. పాకిస్థాన్‌లో శిక్షణ పొందాడు. సిక్కు తీవ్రవాదంపై పుస్తకాలు రాశాడు. మూడుసార్లు అతను పాకిస్థాన్‌కు వెళ్లాడు. 1995లో అతను ఇండియాకు వచ్చాడు. పంజాబ్ మాజీ సీఎం బియాంత్ సింగ్ హత్య కేసులో చౌరా అనుమానితుడిగా ఉన్నాడు. 2004లో బురెయిల్ జైలు నుంచి పారిపోయిన కేసులోనూ అనుమానితుడిగా ఉన్నాడు. బియాంగ్ సింగ్‌ను హత్య చేసిన బబ్బార్ ఖల్సా ఇంటర్నేషనల్ చీఫ్ గజతార్ సింగ్ హవారాతో పాటు నలుగురు వ్యక్తులు జైలులోని బరాక్ నెంబర్ 7 నుంచి పారిపోయారు. 2004 , జనవరి 21వ తేదీన ఆ ఎస్కేప్ ఘటన చోటుచేసుకున్నది. చౌరాపై మొత్తం 30 కేసులు ఉన్నాయి. 2010 మే 8వ తేదీన అతనిపై ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టు కింద కేసు నమోదు చేశారు. అమృత్‌సర్‌లోని సివిల్ లైన్స్ పోలీసు స్టేషన్‌లో ఆ కేసు నమోదైంది. యూఏపీఏ చట్టం కింద కూడా అతనిపై అమృత్‌సర్, తరన్ తారన్, రోపర్‌లో కేసులు రిజిస్టర్ అయ్యాయి. 2013, ఫిబ్రవరి 28వ తేదీన అతన్ని అరెస్టు చేశారు. తరన్ తారన్ లోని జలాలాబాద్ గ్రామంలో అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఆ తర్వాత బెయిల్‌పై రిలీజ్ అయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం.. 1984లో చౌరా పాకిస్థాన్‌కు పారిపోయాడు. సిక్కు తీవ్రవాదం జోరుగా ఉన్న రోజుల్లో అతను భారీ స్థాయిలో ఆయుధాలను, పేలుడు పదార్థాలను స్మగ్లింగ్ చేశాడు. పాకిస్థాన్‌లో ఉన్న సమయంలో నారాయణ్ సింగ్ గెరిల్లా యుద్ధంపై పుస్తకాలు రాశాడు.

## కేసీఆర్ మీద కోపంతో

# తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నాలుగేళ్ల తర్వాత రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టిన స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. అధికారం ఉందని సాయుధ బలగాల నడుమ మీ నాటకాలు కొంతకాలం సాగుతాయి. కానీ, ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదు.' అంటూ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. సింహాలు తమ గాథ చెప్పుకోకపోతే.. వేటగాళ్లు చెప్పే పిట్ట కథలే చరిత్రగా నిలిచిపోతాయనేది అక్షర సత్యమని కేటీఆర్ అన్నారు. 'యుద్ధంలో గెలిచిన వాడే పరాజితుల చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తుంటారు. ఇదే తెలంగాణలో జరుగుతుంది. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం గురించి సీఎంకు ఒక్క మాట రాదు. శ్వేతసౌధం లాంటి అంబేద్కర్ సచివాలయం గురించి ఒక్క మాట రాదు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి ఒక్క మాట రాదు. ఈ పదేళ్లలో జరిగిన నిర్మాణాల గురించి సీఎంకు ఒక్క మాట రాదు. ఎందుకంటే పరాజితుల చరిత్రను చెరిపేయాలనే మూర?పు నాయకులు ఉన్నారు. ఈ సీఎం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరికానికి, సమస్యలకు చిహ్నంగా ప్రతిష్టించాలని అనుకుంటున్నారు. కేసీఆర్ చేసిన పోరాటాన్ని రూపుమాపుతా అంటున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు.' అని కేటీఆర్ అన్నారు. తమ పదేళ్ల పాలనలో బతుకమ్మ, బోనాల పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుకొన్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక మన చరిత్రను ఎలుగెత్తి చాటుకునే ప్రయత్నం చేశామని.. తాము పార్టీ నాయకుల పేర్లు పెట్టి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని అన్నారు. తెలంగాణ చరిత్ర శాశ్వతంగా నిలవాలనే ప్రయత్నంతో.. కవులు, కళాకారులకు, సాహితీవేత్తలకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ఆయా ప్రాంతాల దేవుళ్ల పేర్లు పెట్టామన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజూ కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడుతోన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మరో నాలుగేళ్లు ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ రోజు తెలంగాణ భవన్ జనతా గ్యారేజీగా మారిందని.. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారని చెప్పారు.

## సౌత్ కొరియా అధ్యక్షుడిపై

# అభిశంసన తీర్మానం

మొదటిపేజీ తరువాయి

మంగళవారం రాత్రి టీవీ ప్రత్యక్షప్రసారంలో అధ్యక్షుడు యోల్ సౌత్ కొరియన్లను ఉద్దేశించి మాట్లాడారు. పార్లమెంట్ లో ప్రతిపక్షాలకు మెజారిటీ ఉండడంతో ప్రభుత్వాన్ని ప్రతీ విషయంలో అడ్డుకుంటున్నాయని, దేశ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. దాయాది దేశం నార్త్ కొరియాకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారంటూ ప్రతిపక్షాలపై అధ్యక్షుడు తీవ్ర విమర్శలు చేశారు. వారిని కట్టడి చేసి, దేశంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు మార్షల్ లా విధిస్తున్నట్లు ప్రకటించి ప్రజలను ఆశ్చర్యానికి గురిచేశారు. అయితే, ఈ నిర్ణయంపై సర్వత్రా వ్యతిరేకత రావడం, పార్లమెంట్ కూడా వ్యతిరేకించడంతో బుధవారం ఉదయం మార్షల్ లాను ఎత్తివేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో మార్షల్ లా విధిస్తూ అధ్యక్షుడు చేసిన ప్రకటనపై ప్రతిపక్షాలు మండిపడ్డాయి. అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. అంతేకాదు, అధ్యక్షుడిపై పార్లమెంట్ లో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. ఈ తీర్మానంపై శుక్రవారం పార్లమెంట్ లో ఓటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. అధ్యక్షుడు ఈ తీర్మానం గట్టెక్కాలంటే పార్లమెంట్ సభ్యుల్లో మూడింట రెండు వంతుల మంది (300 మందిలో 200 మంది ఎంపీలు) ఆయనకు మద్దతుగా ఓటేయాలి. అంతేకాదు, కనీసం ఆరుగురు రాజ్యాంగ న్యాయమూర్తులు కూడా మద్దతు తెలపాలి. అయితే, పార్లమెంట్ లో ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీకి చెందిన సభ్యులే ఎక్కువగా ఉన్నారు. దీంతో అధ్యక్షుడికి పార్లమెంట్ మద్దతు దక్కడం అసాధ్యమని నిపుణులు చెబుతున్నారు.

## వీడిన ఉత్కంఠ..

# మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్

మొదటిపేజీ తరువాయి

అనంతరం ముంబయిలోని విధాన్ భవన్‌లో బీజేపీ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో ఫడణవీస్‌ను బీజేపీ ఎమ్మెల్యేలు తమ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి కేంద్ర పరిశీలకులుగా కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్ రూపాణీ హాజరయ్యారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో ఏక్?నాథ్ శిందే, దేవేంద్ర ఫడణవీస్, అజిత్ పవార్? భేటీ కానున్నారు. గర్నర్?ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా కోరనున్నారు. గురువారం ఆజాద్ మైదానంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా ఎన్?డీఏ కీలక నేతలు దీనికి హాజరుకానున్నారు. సీఎంగా ఫడణవీస్‌తో పాటు శివసేన నేత ఏక్‌నాథ్ శిందే , ఎన్?సీపీ నేత అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారని ప్రచారం జరుగుతోంది. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. రానున్న రోజుల్లో మనకు కొన్ని అనుకూల అంశాలతో పాటు ప్రతికూల అంశాలు కూడా ఉంటాయని దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. అయితే రాష్ట్ర, దేశ ప్రయోజనాల కోసం కలిసి పని చేసి అనుకున్న లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర బీజేపీ శాసనసభా పక్ష నేతగా ఎన్నికైన తర్వాత ఫఢ్నవీస్? ఈ మేరకు పేర్కొన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో 288 సీట్లకు గాను బీజేపీ 132 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో బీజేపీ అత్యుత్తమ ప్రదర్శన ఇదే. మహాయుతి కూటమి మొత్తంగా 230 స్థానాలు సొంతం చేసుకుంది. అయితే, ఆ తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై కూటమిలో కొన్నిరోజుల పాటు ప్రతిష్టంభన నెలకొంది. సీఎం ఎంపిక, శాఖల కేటాయింపులపై బీజేపీ, శివసేన, ఎన్సీపీ మధ్య అనేక చర్చలు జరిగాయి. ఎట్టకేలకు ఆ చర్చలు కొలిక్కి వచ్చాయి. మహారాష్ట్ర సీఎంగా ఫడణవీస్ ప్రమాణస్వీకారం చేయనుండటం ఇది మూడోసారి. అంతకుముందు ఫడణవీస్ 2014 నుంచి 2019 వరకు సీఎంగా వ్యవహరించారు. 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసినప్పటికీ- నాటి రాజకీయ పరిస్థితుల కారణంగా 5 రోజులకే రాజీనామా చేయాల్సి వచ్చింది. సీఎం పదవి, శాఖల కేటాయింపుపై మహాయుతి కూటమి మధ్య గత కొంతకాలంగా ప్రతిష్టంభన నెలకొంది. ఉప ముఖ్యమంత్రి పదవి తనకు వద్దని, హోంశాఖను కేటాయించాలని శిందే పట్టుబట్టినట్లు వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్ర పరిస్థితులను పర్యవేక్షించడానికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీని పరిశీలకులుగా బీజేపీ అధిష్ఠానం నియమించింది. అయితే ఎన్డీఏ నేత రామ్‌దాస్ అథవాలే తాజాగా ఏక్‌నాథ్ శిందేతో చర్చలు జరిపినట్లు సమాచారం. డిప్యూటీ సీఎం పదవికి అంగీకరించాలని ఆయనకు నచ్చజెప్పినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఇందుకు శిందే కూడా సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తోంది. అంతకుముందు మరోసారి సీఎం పదవిని ఇచ్చేందుకు మహాయుతిలోని బీజేపీ అధిష్ఠానం సుముఖత వ్యక్తం చేయకపోవడంపై శిందే కలత చెందిన మాట వాస్తవమేనని అఠ్‌వలే అన్నారు. అయినప్పటికీ, బీజేపీ తన నిర్ణయాన్ని మార్చుకునే పరిస్థితులు కనిపించట్లేదన్నారు. శిందే ఎదుట ప్రస్తుతం మూడు దారులున్నాయని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పదవిని తీసుకోవడం లేదంటే మహాయుతి కూటమి ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించడం, అది కూడా నచ్చకపోతే.. కేంద్ర ప్రభుత్వంలో స్థానం కోరుకోవడమేనని అన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గానూ మహాయుతి కూటమి 230 చోట్ల విజయం సాధించిన సంగతి తెలిసిందే. భాజపా 132 స్థానాలను దక్కించుకోగా, శివసేన 57, ఎన్సీపీ 41 చోట్ల విజయం సాధించింది. మరోవైపు ఏక్‌నాథ్ శిందే కొన్ని రోజులుగా జ్వరం, గొంతునొప్పితో ఇబ్బందిపడుతున్నారు. ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో మంగళవారం ఆయనను ఆసుపత్రికి తీసుకెళ్లినట్లు శిందే సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఠాణెలోని ఓ ఆసుపత్రిలో ఆయన చెకప్ చేయించుకున్నారు. ఆయనకు పలు వైద్య పరీక్షలు చేయాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచించినట్లు సదరు వర్గాలు తెలిపాయి.

# ఫ్యాక్షనిస్టు రాజకీయాలు మానుకో రేవంత్
## చింత ప్రభాకర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఫ్యాక్షనిస్టుల సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ఆరోపించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు , మాజీ ఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్ ,భూపాల్ రెడ్డి లు మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ... సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ .... రేవంత్ రెడ్డి ఎన్నికల్లో వచ్చిన వాగ్దానాలు అమలు చేయకున్నా ప్రశ్నించిన గొంతులను నొక్కలని చూస్తున్నారు ... రాష్ట్రంలో ఫ్యాక్షనిస్టు రాజకీయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారు ... హరీష్ రావు మీద పెట్టిన కేసును తీవ్రంగా ఖండిస్తున్న... చిల్లర గాళ్ళు, రౌడీలు ఇలాంటి వాళ్ళు పిటిషన్ ఇస్తే %ఖీ×=% చేయడం ఆనవాయితీ అయ్యింది .... రుణమాఫీ పై హరీష్ రావు మాటల పదునుకు తట్టుకోలేక కొంత రుణ మాఫీ చేశారు ... ప్రభుత్వ వైఫల్యాలను మాజీ మంత్రి హరీష్ రావు ఎత్తిచూపడంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి మినుగుడు పట్టడం లేదు అందుకని అక్రమ కేసులు పెట్టిస్తున్నారు... ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అధికార మదంతో ఎదురు దాడి చేయడానికి సిద్ధంగా సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు...కక్షతో సీఎం రేవంత్ రెడ్డి హరీష్ రావు పై అక్రమ కేసులు పట్టిస్తున్నారు... ఎంత కక్ష ఉన్న ఇలాంటి దాడులు మంచివి కావు...కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారు... ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాడుతాం... జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ ...నీతి మాలిన వ్యక్తితో హరీష్ రావు పై కేసు పెట్టడం సరికాదు... కాంగ్రెస్ పాలన ఆడ చాతకాక పాత గజ్జలు అన్నట్లుగా ఉంది... హరీష్ రావు, కేటీఆర్, కెసిఆర్ లకు కేసులేవి కొత్త కావు...ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక ... ఇలాంటి అక్రమ కేసులు పెట్టి డైవర్షన్ పాలిటిక్స్ తేరా లేపుతున్నారు... సంక్షేమం, అభివృద్ధి పై చిత్తశుద్ధి ఉండాలి కానీ బూతుల్లో చిత్తశుద్ధి కాదు... సీఎం అన్నదమ్ములు దౌర్జన్యానికి పాల్పడితే వారిపై కేసులు ఎందుకు పెట్టడం లేదు...మాజీ ఎమ్మెల్యే



చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ...ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తున్నారో వారిపై రేవంత్ రెడ్డి సర్కార్ అక్రమ కేసులు పెడుతుంది...ప్రభుత్వంపై హరీష్ రావు పెడుతున్న ఒత్తిడి తట్టుకోలేకనే హరీష్ రావు పై అక్రమ కేసులు...ఫోన్ టాపింగ్ ఎవరు చేస్తారన్నది అవగాహన లేకుండా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారు...హరీష్ రావు గొంతు నొక్కే విధంగా అక్రమ కేసులు పెడుతున్నారు..చక్రధర్ గౌడ్ నేర చరిత్ర కలిగిన వ్యక్తి .. దళిత మహిళను కూడా మోసం చేసిన వ్యక్తి చక్రధర్ గౌడ్...మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం హరీష్ రావు ఒత్తిడిని భరించలేకనే అక్రమ కేసులు పెడుతుంది... ప్రభుత్వం అక్రమంగా ఎన్ని కేసులు పెట్టిన ప్రజల తరపున ఆరు గ్యారెంటీలు అమలయ్యే వరకు పోరాటం చేస్తాం...కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ , నాయకులు జైపాల్ రెడ్డి , ఆర్ వెంకటేశ్వర్లు, నాగరాజుగౌడ్, విష్ణు, శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.


# అన్నపురెడ్డిపల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కొనేజేటి రోశయ్య వర్ధంతి నిర్వహించారు........

**అన్నపురెడ్డిపల్లి డిసెంబర్ 4: (తెలుగు వెలుగు ప్రతినిధి)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొనిజెటి రోషయ్య గారి వర్ధంతి సందర్భంగా ,,..

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవి విగ్నేశ్వర ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు వారి రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి వారికి ఘన నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనమా గాంధీ మాట్లాడుతూ అపర చాణిక్యుడు మాజీ గవర్నర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహనీయుడు స్వర్గీయ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంలో సుదీర్ఘకాలం పాటు ఆర్థికమంత్రిగా పనిచేసిన రోశయ్య 2009-10 బడ్జెటుతో కలిపి మొత్తం 15 సార్లు రాష్ట్ర బడ్జెటును ప్రవేశపెట్టారు. ఇందులో చివరి 7 సార్లు వరుసగా ప్రవేశపెట్టడం విశేషం.బడ్జెట్ కూర్పులో రోశయ్య ఘనాపాటిగా పేరుపొందినారు వారు ఈరోజు లేకపోవడం చాలా బాధాకరం . అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జంగాల శ్రీనివాసరావు, దోసపాటి రాంబాబు, దోసపాటి దుర్గారావు, ధారా ప్రవీణ్, ప్రదీప్, గొల్ల పుల్లారావు, దోసపాటి శంకర్రావు, కేశెట్టి ముక్తేశ్వరరావు, కృష్ణారావు, ధార నాగయ్య, వనమా శీను, కంచర్ల శేషు, చిట్లూరి గుప్తా, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.




# హుజురాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే బి సి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ.

### హుజురాబాద్ బల్దియా చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4**

బుధవారం రోజు కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లోని స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బి సి సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను హుజురాబాద్ బల్దియా చైర్పర్సన్ గందే రాధిక శ్రీనివాస్,కౌన్సిలర్స్ లావణ్య,ఉజ్మానూరిన్, మహిళా టిఆర్ఎస్ నాయకులు శ్రీదేవి లతో హుజురాబాద్ బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు విడపు అనురాగ్ ఆధ్వర్యంలో విద్యార్థి విభాగ బృందము ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా వారు ప్రిన్సిపల్,సిబ్బంది తో పాఠశాలలోని వంటగది,పరిసరాలు అన్నిటినీ పరిశీలించి విద్యార్థినులకు అనారోగ్య పాలయ్యే విధంగా కాకుండా నాణ్యమైన భోజనాన్ని అందించాలని పలు సూచనలు చేశారు..మధ్యాహ్న భోజనం స్వయంగా తిని పరిశీలన చేశారు.. ఈ సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతూ ఏదైనా సహాయం కానీ లేదా ఏ సమస్య అయినా ఉన్నట్లయితే మా ఈ హెల్ప్ లైన్ నంబర్ కి ఫోన్ చెయ్యమని తెలిపారు..కార్యక్రమంలో వడ్ల కొండ కిరణ్, అనుదీప్, అరవింద్, విజయ్ గాలిసాయి ,ఆకాష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుని గా బోయిని వేణుగోపాల్ ఘనవిజయం.

### ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు...

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4)**

చిగురుమామిడి మండలం యువజన కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బోయిని వేణుగోపాల్,భారీ మెజార్టీతో గెలుపొందారు.,చిగురుమామిడి మండలంలోని కోహెడ గ్రామానికి చెందిన బోయిని వేణుగోపాల్,ఇటీవల కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం జాతీయ యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్రానికి ఎన్నికలు నిర్వించగా....ఎన్నికల్లో వారు ఘనవిజయం సాధించారు.. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా శాలువా కప్పి సన్మానించారు...కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరేందర్ సింగ్, కంధి నాగరాజు, కరీంనగర్ జిల్లా వి-జాక్ కన్వీనర్ బిసి సంక్షేమ సంఘం నాయకులు, మండల కాంగ్రెస్ మైనారిటీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు షాబోద్దీన్, తాజా మాజీ సర్పంచ్ సుద్దాల ప్రవీణ్,మండలం యూత్ నాయకులు గోట్టే రఘుబాబు,కాంగ్రెస్ నాయకులు, దిలీప్ సింగ్, గుళ్ళ రాజు,నార్లాపురం మల్లేశం,బుర్ర అశోక్,బోయిని దుర్గయ్య,బోయిని ప్రవిణ్ , శంకర్, గడిపే దుర్గయ్య,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఘనంగా ప్రారంభమైన ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు.

**కొడిమ్యాల:డిసెంబర్4( తెలుగు వెలుగు).**

కొడిమ్యాల మండల కేంద్రంలో "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి"దేవాలయములో ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమైనవి బ్రహ్మోత్సవ వేడుకలలో బాగంగా మొదటి రోజు హోమం మరియు సాయంత్రం పంచామృత అభిషేకం స్వామీ వారి దివ్య దర్శనం జరిగింది ఇట్టి పూజ కార్యక్రమాలు జగన్నాథం విష్ణువర్ధన చార్యులు, ఆలయ అర్చకులు నాగరాజు రమేష్,ఆలయ నిర్మాణ కమిటి సభ్యులు,దాతలు, గ్రామ ప్రజలు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణ కు వినతులు స్వీకరించిన

### ఏక సభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్.

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 04:- తెలుగు వెలుగు ప్రతినిధి**

సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్" సమీమ్ అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ కుల సంఘాల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఏక సభ్య కమిషన్ చైర్మన్ కుస్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ కుల సంఘాల నాయకులు స్వచ్ఛంద సంస్థల నుండి ఏక సభ్య కమిషన్ చైర్మన్ వినతులు స్వీకరించారు. జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ కుల సంఘాల నుండి 212 వినతులు అందాయని తెలిపారు .ఎస్సీ వర్గీకరణకు సంబంధించి న్యాయపరమైన అంశాలు, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేయడం కోసం కమిషన్ ఏర్పాటయ్యిందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనదని తెలిపారు. సమాజంలోని అన్ని ఎస్సి వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు.రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి కుల సంఘాల అభ్యర్థనలు సేకరించి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతిపాదనలు, వినతులు కీలకమైనదని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల అభిప్రాయాలు పరిశీలించి, తగిన నివేదిక సిద్ధం చేస్తామన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ విచారణకు హాజరై తమ తమ వినతులను కమిషన్ కు అందించారు. వర్గీకరణ విషయంలో నిర్ణయాలు సమర్థవంతంగా తీసుకుంటే ఎస్సీ వర్గాలకు మరింత సంక్షేమం చేకూరుతుందని హాజరైన వివిధ సంఘాలు నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.అనంతరం కంది మండలకేంద్రం లోని ఎస్సి కాలనీ ని సందర్శించారు , వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో సాంఘికసంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీధర్ , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లా సాంఘికసంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత అధికారులు ,వివిధసంఘాలనాయకులు ,తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరా మహిళా శక్తి సంఘాలకు రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 04 :- తెలుగు వెలుగు ప్రతినిధి**

ఇందిరా మహిళా శక్తి సంఘాలకు , ఎస్సీ, ఎస్టీ , బీసీ కార్పొరేషన్లకు బ్యాంకు లింకేజ్ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు బ్యాంకర్లను ఆదేశించారు . బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్సీ కార్పొరేషన్, ఎస్టీ కార్పొరేషన్, బీసీ కార్పొరేషన్, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - ఇందిరా క్రాంతి వంటి ప్రాధాన్యత గల పథకాల కింద రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలని అన్నారు . సామాజిక , ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత , వేగం అవసరమని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్య సమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాల మంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనని ఆమె పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల ద్వారా సామాజిక ప్రయోజనాలను సాధించడానికి బ్యాంకుల సహకారం కీలకమని కలెక్టర్ స్పష్టంచేశారు. ఈ సమావేశంలో ఆర్బీఐ మేనేజర్ తాన్య, నాబార్డ్ డిడిఎం కృష్ణ తేజ, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ గోపాల్ రెడ్డి, జానకి రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వసంత కుమారి, పిడీ మెప్మా గీత, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రామాచారి, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.






# ప్రణాళికాబద్ధంగా 'అంగారిక' అభివృద్ధి

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4 )

అంగారిక టౌన్ షిప్ ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరుస్తామని మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని అంగారిక టౌన్షిప్ లో సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగారిక టౌన్షిప్ పనులను వేగవంతం చేస్తున్నామని, ఇళ్ల నిర్మాణాలకు అనువుగా టౌన్ షిప్ లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగారిక టౌన్షిప్ ను ఏ మాత్రం పట్టించుకోలేదని, గత ప్రభుత్వ నిర్వాకం వల్లనే అంగారిక అభివృద్ధికి నోచుకోలేదన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అంగారిక టౌన్షిప్ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధిలో అంగారికను ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహెల్ బాజ్ పాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి అలువాల కుమార్, మాచర్ల అంజయ్య, గవ్వ రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, బుదారపు శ్రీనివాస్, రావు సంపత్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పోలు రాము, రమేష్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4

చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో ను రాణించాలని మాంటిస్సోరి అకాడమిక్ డైరెక్టర్ విష్ణుమహంతి భరత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న నిమ్మటూరి మిథున ఏడవ తరగతి చదువుతున్న మాటూరి అవిఘ్నలు రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో కరీంనగర్ జిల్లా జట్టులో రాణించి విజయం సాధించడం అభినిందనీయమని, వీరు ఈనెల 8 నుంచి 14 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండుసర్ లో జరిగే జాతీయ స్థాయి బాలికల అండర్ 14 హాకీ క్రీడా పోటీల్లో ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వారిని అభినందించారు. అలాగే ప్రతి విద్యార్థి వారిని ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణిస్తూనే క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతాషాజు, డైరెక్టర్స్ షాజూ థామస్, గంద్ర సుధాకర్ రెడ్డి, నూకల శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



# పోటీ పరీక్షల ఆశావాహులకు వివిఎన్ఆర్ చేయూత

## .ఎడ్ , డి .ఎడ్ అభ్యర్థులకోసం టెట్ ఉచిత కోచింగ్...

## టిఎన్జిఓ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి...

తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4

వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడ్, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేంద్రరెడ్డి స్పష్టం చేశారు...బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నరేందర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు వివిఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తుమని ..ఈరోజు నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యాపకులచే శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలనికోరారు..పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని.. పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తనకు వారి సమస్యలు తన దృష్టికి తీసుకు వచ్చారని.. వారి అభ్యర్తన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం, టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రాచమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ

# శ్రీ రాజరాజేశ్వర దేవస్థానానికి గోదానం

## భూమ్.బొందయ్య కుటుంబ సభ్యులు...

( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4 )

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణానికి చెందిన భూమ్.బొందయ్య కుటుంభం దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్య క్షేత్రం వేములవాడ రాజరాజేశ్వరి దేవస్థానంవారికి కుటుంభం తరుపున గోవుని ఆలయానికి అందచేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గోశాల లో ఉన్న గోవులకి భక్తులు తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు...కార్యక్రమంలో కుటుంబ సభ్యులు.. లక్ష్మీ, రాము,కృష్ణ, చంటి,స్వప్న,వెంకటేష్, శృతి,ఝాన్సీ,రజిత, పాల్గొన్నారు.



# చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మోత్కుపల్లి మహిపాల్ యాదవ్

తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామానికి చెందిన మోత్కుపల్లి మహిపాల్ యాదవ్ చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామలక్ష్మణ్ ఆధ్వర్యంలో మహిపాల్ తో కేక్ కట్ చేయించి శాలువాతో ఘనంగా సన్మానించారు. మహిపాల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఓటు వేసిన ప్రతి ఒకరికి ధన్యవాదాలు తెలిపారు. యువతకు సంబంధించిన ఏ చిన్న సమస్య అయినా, న్యాయం కోసం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు. ఈ విజయంతో చేవెళ్ల యూత్ కాంగ్రెస్ కార్యకలాపాలను మరింత బలపరచడానికి, యువత మధ్య అవగాహన పెంచడానికి నా వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కాశీనాథ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్ వడ్ల శ్రీహరి, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ రాజ్, పార్టీ సభ్యులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.



# మండలంలో నేషనల్ అచీవ్ మెంట్ సర్వే (న్యాస్) పరీక్ష నిర్వహణ

## -ఎన్.శంకర్, మండల విద్యాధికారి, సదాశివపేట మండలం.

(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశిపేట )

ఈరోజు సదాశివపేట మండలంలో కేంద్రం ప్రభుత్వం నిర్వహించే న్యాస్(ఫరాఖ్ రాష్ట్రీయ సర్వేక్షన్) పరీక్షను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల సిద్ధాపూర్ కాలనీ (ఉర్దూ మీడియం), ప్రభుత్వ ప్రాథమిక ఎయిడెడ్ (పద్మనాభ) పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెంకటాపూర్,కాకతీయ ఉన్నత పాఠశాలలో 3,6,9 తరగతులకు చెందిన 100 విద్యార్థులకు గాను 85 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనారని, ఈ పరీక్షను నిర్వహించడానికి ప్రతి సెంటర్ కు అబ్జర్వర్, ఫీల్డ్ ఇన్విజిలేటర్ లు రావడం జరిగిందని, వీరితో పాటుగా, ఆయా పాఠశాలల హెచ్.ఎంలు మరియు సిఆర్పిలు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.






# డాక్టర్. బి.యల్.ఎన్. రాజు ఇంటర్నేషనల్ ముల్టిటాలెంటెడ్ మెజిషియన్

తెలుగు వెలుగు డిసెంబర్ 4

డాక్టర్ బి ఎల్ ఎన్ రాజు ఇంటర్నేషనల్ మల్టీ టాలెంటెడ్ మెజీషియన్ గుర్తించి
1-12-24 గుంటూరు వేంకటేశ్వర స్వామి గుడిలో జరిగిన ఏపీ మ్యాజిక్ సొసైటీ నిర్వహిచిన ప్రోగ్రాం లో నా మేజిక్ షో చూసి ఆనందిచి నాకు సన్మానం చేసిన మ్యాజిక్ సొసైటీ ప్రెసిడెంట్ జె.వి.ఆర్, ఇంకా డాక్టర్ ఆరియల్ .మరి గుడి కార్యదర్శి తదితరులున్నారు పాల్గొన్నారు



# అప్పులు ఉన్న ఆకర్షణీయమైన అభివృది: అజ్మీరా శ్యామ్ నాయక్ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి

కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా

తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, డిసెంబర్ : 04

రెబ్బెన: ఎన్ని విధాలుగా అడ్డు పడ్డా అభివృద్ధి ఆపేది లేదు కార్యకర్తలను సమన్వయం చేసుకుని ఇచ్చినా హామీలు అమలు చేస్తాం. కొమురంభీమ్ ఆసిఫాబాద్ నియోజక వర్గం రెబ్బెన మండలం లో కె కె గార్డెన్ లో జరిగిన ప్రజా పాలన విజయోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ చైర్మెన్ ఆదివాసి కాంగ్రెస్ జాతీయ సభ్యులు డా. బెల్లయ్య నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కొట్నక తిరుపతి పాల్గొన్నారు. ఈ సభలో అజ్మీరా శ్యామ్ నాయక్ మాట్లాడుతు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని ఎన్నో పనులు మన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము ఏడాది లో చేసి చూపించి బీఆర్ఎస్ పార్టీకి చెంపదెబ్బ వేసింది అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులు ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చినా ప్రతి హామి నూటికి నూరు శాతం అమలు చేసి, దశాబ్దాల పాలన కొనసాగిస్తాం అని ధీమా వ్యక్తం చేశారు, అదే విధంగా రైతులకు పూర్తి స్థాయి రైతూ రుణమాఫీ చేస్తాం అని హామీ ఇచ్చారు మరియు ఎన్నో ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలను అతి త్వరలోనే మొదలు పెడతారని హామి ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సకల జనుల సమానత్వం ఉంటుంది అని హామి ఇచ్చారు. ఇదే తరుణంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయం చేస్తూ భారీ మెజారిటీతో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తాం అని హామీ ఇచ్చారు, అలాగే కాంగ్రెస్ పార్టీ అధినేత రాహూల్ గాంధీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ






# కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు పెద్దపీట వేస్తుంది:

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

శంకర్పల్లి మున్సిపల్ తెలుగు వెలుగు డిసెంబర్ 4

పొదుపు గ్రూపు మహిళా సంఘాలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున రుణాలు మంజూరు చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పేర్కొన్నారు. శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రూ. 1.95 కోట్ల రూపాయల చెక్కులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ మహిళా సంఘాలు ప్రభుత్వం ఇచ్చే రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ పిల్లలను బాగా చదివించి అభివృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా ప్రభుత్వం ఇచ్చే రుణాల ద్వారా స్వయం ఉపాధి పథకాలు ఏర్పాటు చేసుకొని అభివృద్ధిలోకి రావాలని సూచించారు. ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమాలలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనడం అభినందనీయమని మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ చంద్రమౌళి, మాజీ సర్పంచ్ ప్రకాష్, కో ఆప్షన్ సభ్యుడు మహమూద్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్ హిందువుల కోసం

# కదం తొక్కిన హిందూ ఐక్యవేదిక

కరీంనగర్లో భారీ ర్యాలీ... కలెక్టరేట్ ఎదుట నిరసన..

బంగ్లాదేశ్లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారు..?

హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణదాస్ ను జైల్లో వేయడం అన్యాయం..

వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టినోళ్ల పై దాడులు చేయడం ఏం సంస్కృతి...?

బంగ్లాదేశ్ హిందువులపై వెంటనే దాడులు ఆపాలి... హిందువులకు రక్షణ కల్పించాలి...

నిరసన కార్యక్రమం సందర్భంగాపీఠాధిపతులు,హిందూ ఐక్య వేదిక నేతల వ్యాఖ్యలు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4**

బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న నిరంతర దాడులను నిరసిస్తూ కరీంనగర్ హిందూ ఐక్యవేదిక బుధవారం రోజున భారీ నిరసన , ఆందోళన కార్యక్రమం చేపట్టింది. వేలాదిగా తరలివచ్చిన అశేష హిందూ జన సమూహం తో కరీంనగర్లోని గోపికృష్ణ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభించిన నిరసన ర్యాలీ పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కలెక్టరేట్ వరకు కొనసాగింది.ర్యాలీ సందర్భంగా బంగ్లాదేశ్ హిందువులను కాపాడండి, రక్షించండని ప్లకార్డులను ప్రదర్శిస్తూ, నినాదాలు చేశారు.నిరసన కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ వద్ద పీఠాధిపతులు, హిందూ ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ బంగ్లాదేశ్ లో హిందువులు ఏం పాపం చేశారని దాడులు చేస్తున్నారని ప్రశ్నించారు. బంగ్లాదేశ్ లో ప్రజాస్వామ్యం లేదని, హిందువులకు రక్షణ కల్పించమని అడిగినందుకు ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేశారని, ఆయనకు అండగా నిలిచిన వారిపై దాడులు చేస్తు మారణ హోమం సృష్టిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ లో ఇస్లామిక్ తీవ్రవాదుల దాడులు రోజురోజుకీఅధికమయ్యాయన్నారు. హిందువులు, ఇతర మతపరమైన మైనార్టీలపై నిరంతరం దాడులు ,హత్యలు, దోపిడీలు, మహిళలపై అమానవీయ వేధింపులు పెరిగిపోతున్నాయని, ఇవి తీవ్రమైన ఆందోళనకరమైన విషయమని, దీన్ని హిందూ ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ హిందువులు స్వీయ రక్షణ కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో తమ గళాన్ని ఎత్తినప్పుడు ,వారి గళాన్ని అణచివేయడానికి బంగ్లాదేశ్ ప్రభుత్వం దుర్మార్గ ప్రయత్నాలు చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యంగా ఈ





మధ్యకాలంలో బంగ్లాదేశ్ లో వరదలొస్తే ఎవరి మతం ఏంటనేది చూడకుండా అన్నం పెట్టిన ఇస్కాన్ పై బంగ్లాదేశ్ నియంత ప్రభుత్వం అణిచివేత ధోరణి అవలంబిస్తుందన్నారు. అందులో భాగంగానే ఇస్కాన్ స్వామీజీ చిన్మయి కృష్ణ దాస్ ను జైల్లో వేసి ఇబ్బంది పెడుతుందన్నారు. స్వామీజీకి అండగా నిలిచిన వారిపై ఉక్కు పాదం మోపుతుందన్నారు.ఇలాంటి చర్యలు సరికావని బంగ్లాదేశ్ ఇప్పటికైనా హిందూ మైనార్టీల పైన జరుగుతున్న దాడులను నివారించడానికి అన్ని విధాలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. బంగ్లాదేశ్ హిందువులకు విశ్వ మానవాళి అండగా నిలబడి సంఘీభావాన్ని వ్యక్తపరచడం అత్యవసరమన్నారు.బంగ్లాదేశ్ మైనారిటీ హిందువుల రక్షణ కోసం, అక్కడి ప్రజలకు అండగా నిలవడానికి, నైతిక మద్దతు అందించడానికి హిందూ ఐక్యవేదిక నిరంతర ప్రయత్నం చేస్తుందన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో హిందూ ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా కన్వీనర్ అనుమండ్ల రాజిరెడ్డి, కో కన్వీనర్లు డా . రమణాచారి, ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, రామ్ కిరణ్, పి .కిషన్, కిరణ్ సింగ్, ఆది శ్రీనివాసరావు, పీఠాధిపతులు శ్రీశ్రీ సనక సనంద స్వామీజీ, పురాణం మహేశ్వర శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే హరీష్ రావు పై అక్రమ కేసులు...

భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి

జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర డిసెంబర్ 4:**

ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీష్ రావుపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు లో భాగంగా అక్రమ కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శివశంకర్ రావు పత్రికా సమావేశంలో తెలియజేశారు.బుధవారం హత్నూర మండలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వాన్ని ఎదిరించి వందల కేసులు పెట్టిన భయపడకుండా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన నాయకుడు హరీష్ రావు అని, అలాంటి నాయకుని రేవంత్ రెడ్డి చేసే తాటాకు చప్పుళ్లకు భయ పడరని అన్నారు.మీరు ఎన్ని కేసులు పెట్టినా, మీరు ఇచ్చిన హామీలు, మీ ఎగవేతలను ఎప్పటికప్పుడు ప్రశ్నిస్తూనే ఉంటామని ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. ప్రజలను మభ్య పెట్టడమే తప్ప మీరు చేసిన హామీలు ఒకటి మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం తప్ప చేసిందేమీ లేదన్నారు. కేసీఆర్ నాయకత్వంలో లాఠీలకు, తూటలకు ఎదురొడ్డి నిలిచిన పోరాట సింహం హరీష్ రావు అని అన్నారు.అలాంటి నాయకుని జోలికి వస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.మాకు ఉద్యమాలు కొత్తకాదు అరెస్టులు కొత్త కాదు, జైళ్ళు కొత్తకాదు ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తే కేసులు పెట్టి హరీష్ రావును టార్గెట్ గా చేసి అక్రమ కేసుల నమోదును తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పేందుకు రెడీగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లోల్ల నగేష్, మన్నె దశరథ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా పిట్ల శివరాజ్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 04**

బుధవారం విడుదలైన యూత్ కాంగ్రెస్ ఫలితాల్లో నారాయణఖేడ్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మాధ్వార్ గ్రామానికి చెందిన పిట్ల శివరాజ్ గారు విజయం సాధించారు.ఆయన మాట్లాడుతూ నారాయణఖేడ్ మండలంలోని యువకులు తనపై నమ్మకంతో ఓటేసి గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి అందరికీ అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని, స్థానిక ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారికి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గారికి ప్రజల సమస్య తెలియజేస్తూ వారి సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలపడం జరిగింది.



# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

వొడితల ప్రణవ్ నాయకత్వంలో భారీగా తరలిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు..

- పెద్దపల్లిలో కాంగ్రెస్ యువ వికాస సభ..
- సభకు తరలివచ్చిన యువత,రైతులు.

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4**

ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులు తెలుపుతూ,నిరుద్యోగులు, రైతుల గురించి ఆలోచించి అటు నిరుద్యోగులకు భరోసా ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తూ,రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అన్నారు.బుధవారం పెద్దపల్లిలో జరిగిన యువ వికాస సభకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో,జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లిలో జెండా ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ సభకు పెద్దఎత్తున హుజురాబాద్ నుండి యువత,రైతులు,కాంగ్రెస్ శ్రేణులు బయలుదేరారు.ఈ సభతో కాంగ్రెస్ పార్టీలో మరింత జోష్ పెరిగింది.నిరుద్యోగులకు యాభై ఐదు వేల పై చిలుకు ఉద్యోగాలు ఇచ్చామని,రైతులకు రుణమాఫీ,బోనస్ ఇస్తూ మరింత బాధ్యతగా ముందుకు వెళ్తామనీ ఈ సభ ద్వారా స్పష్టమైందని తెలిపారు.రానున్న నాలుగేళ్లలో మరింత బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు స్థలాన్ని పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ ఉమా, వైస్ చెర్మన్ చింతా గోపాల్

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి సదాశివపేట)**

బుధవారం నాడు కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టకు ఆమోదించిన స్థల పరిశీలనకు స్థానిక మున్సిపల్ చైర్మన్ శ్రీమతి అపర్ణ శివరాజ్ పాటిల్ వైస్ చైర్మన్ చింత గోపాల్ కమిషనర్ ఉమా చేనేత సహకార సంఘం అధ్యక్షులు చింత ఆనంద్ పద్మశాలి కులవ దైవ సభ్యులు సిల్వర్ రవి, మధునాల నర్సింలు గుజ్జరి ఆంజనేయులు రాజు పని కృష్ణ సత్యనారాయణ గౌడ్, కృష్ణ అందరూ కలిసి బస్టాండ్ ముందు తెలంగాణ స్థూపం ప్రక్కన ఏర్పాటు చేయుటకు ఆమోదించిన స్థలాన్ని పరిశీలించడం జరిగింది.



# పరిసరాల విజ్ఞానం- క్షేత్రస్థాయి పరిశీలన

**శంకర్పల్లి డిసెంబర్ 4 తెలుగు వెలుగు**

ప్రాథమిక పాఠశాల మన్మర్రి లో చదువుకునే మూడు,నాలుగు,ఐదువ తరగతుల విద్యార్థులకు సంబంధించిన పరిసరాల విజ్ఞాన శాస్త్రంలో గల వ్యవసాయం,వ్యవసాయ పనిముట్లు,వివిధ రకాల పంటలు అనే అంశాలకు సంబంధించి ఉపాధ్యాయుడు మర్పల్లి అశోక్ విద్యార్థులను క్షేత్రస్థాయి పరిశీలనకు తీసుకెళ్లి వ్యవసాయ పొలంలో ఉన్న వరిపంట,మరియు పత్తి పంట వాటిని పండించే విధానాన్ని వివరించడం జరిగింది.ప్రస్తుత ఆధునిక కాలంలో పట్టణాల్లోనే గాక, గ్రామాల్లో కూడ కొంతమంది విద్యార్థుల్లో వ్యవసాయం,ఆహార పంటలు,వాణిజ్య పంటలు,వివిధ రకాల ధాన్యాలు,సంప్రదాయ వ్యవసాయ పనిముట్లు, ఆధునిక వ్యవసాయ పనిముట్లకు సంబంధించిన విషయ అవగాహన లోపించిందని భావించి, ఈరోజు విద్యార్థులను వ్యవసాయ క్షేత్రాకి తీసుకెళ్లి వరి పంట, మరియు పత్తి పంటలకు సంబంధించి విత్తనాలు జల్లటం,కలుపు తీయడం, చీడపురుగుల నివారణ, రసాయన ఎరువులు, సేంద్రియ ఎరువులు పంట అధిక దిగుబడికి తోడ్పడే కంపోస్ట్ ఎరువులకు సంబంధించిన అంశాలన్నిటిని వివరించి పంట కోత,నూర్పుడి మరియు మార్కెటింగ్ వరకు రైతులు అనుసరించే వివిధ రకాల పద్ధతులను వివరించి విషయ అవగాహన ప్రత్యక్షంగా కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మూడు,నాలుగు,ఐదు తరగతుల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.






# హైదరాబాద్లో భూకంపం..

## కారణం చెప్పిన సైంటిస్ట్

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్ 4:**

తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. (బుధవారం) ఉదయం హైదరాబాద్లోని పలు ప్రాంతాల్లో కొన్ని క్షణాల పాటు భూమి కంపించడంతో జనం ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. ఏం జరుగుతుందో తెలియని అయోమయస్థితిలో హైదరాబాద్వాసులు ఉండిపోయారు. హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతంలో భూప్రకంపనల వార్త ఈరోజు హైలెట్గా నిలిచింది. అయితే హైదరాబాద్తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భూకంపం ఎందుకు వచ్చిందనే విషయాన్ని ఎన్జీఆర్ఐ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్. శేఖర్ క్లారిటీ ఇచ్చారు. సైంటిస్ట్ శేఖర్ మాట్లాడుతూ.. గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయన్నారు. ములుగు ప్రాంతంలో ఈ భూకంపం కేంద్రంగా గుర్తించినట్లు తెలిపారు. ఉదయం 7:27 గంటలకు ఈ భూకంపం వచ్చిందని.. దీని ప్రభావం ఎక్కువగా ములుగు భద్రాచలం, కొత్తగూడెం జిల్లాలలో చూపించిందన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో సహజంగా రిక్టర్ స్కేలు పై 5.3 పాయింట్స్గా నమోదు అయ్యిందన్నారు. సహజంగా నది పరివాహక ప్రాంతాల్లో వచ్చినప్పుడు సుమారు 300 కిలోమీటర్ల దూరంలో దీని ప్రభావం ఉంటుందని.. అందువల్లనే హైదరాబాదులో శేరిలింగంపల్లి , మియాపూర్ గచ్చిబౌలి ఎల్బీనగర్ తో పాటు పలుచోట్ల భూమి కనిపించిందని వెల్లండించారు. ఇది గోదావరి ములుగు ప్రాంతంలో మొదలై స్వల్పంగా కృష్ణ నదిలో భూకంపం వచ్చిందన్నారు. అలాగే మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే ప్రస్తుతంలో పోలిస్తే తక్కువ తీవ్రతతో ఈ ప్రకంపనలు ఉంటాయన్నారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 రిక్టర్ స్కేలుపై భూకంపం వచ్చిందన్నారు. రిక్టర్ స్కేలుపై 6లోపు ప్రమాదాలు జరగవని, మన దగ్గర ఈ ముప్పులేదని స్పష్టం చేశారు. ప్రజలు ఎవరు భయాందోళనకు గురికావొద్దని తెలిపారు. అలాగే పగుళ్లు ఉన్నటువంటి భవనాలు, పాత భవనాలల్లో ఉండకపోవడమే మంచిదని ఎంజీఆర్ఐ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్. శేఖర్ సూచనలు చేశారు.



# బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు "%దీ=వాఎ% గురుకుల బాట"

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారి ఆదేశాల మేరకు "%దీ=వాఎ% గురుకుల బాట" కార్యక్రమం లో భాగంగా "తెలంగాణ బాలుర ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ లా కాలేజ్ " సందర్శించడం జరిగింది.అక్కడ సందర్శించిన సందర్భంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల కూరగాయలు కుళ్లిపోయాయి. అదేవిధంగా రైస్ కూడా బాగాలేదు. రోజు పెట్టవలసిన మెనూ కాకుండా వాళ్లకు ఇష్టమొచ్చిన మెనూ అనుసరిస్తున్నారు. ఒక్కొక్క రోజు కర్రీ లు లేకపోవడం వల్ల పిల్లలకు కారంతో పాటు నూనె కలిపి పెడుతున్నారు అని తెలిసి స్థానిక ఎమ్మెల్యే, %దీ=వా% పార్టీ జిల్లా అధ్యక్షులు చింత ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.వీరితో వెంట ఎంఎల్ఏ మాణిక్య రావు గారు, మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి, %దీ=వాఎ% రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి పడాల సతీష్, %దీ=వాఎ% సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్,%దీ=వాఎ% సంగారెడ్డి నియుజకవర్గం అధ్యక్షులు శ్రీహరి పాల్గొనడం జరిగింది.







## కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా గా బి. ప్రశాంత్ గౌడ్ విజయం....

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిది ఉప్పల్ ప్రతినిధి**



తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో ఉప్పల్ నియాజక వర్గం కాప్రా డివిజన్ అధ్యక్షుడిగా గా బి. ప్రశాంత్ గౌడ్ ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఆయన పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజాపాలన లో కాంగ్రెస్ పార్టీ ప్రజల శ్రేయస్సు కోసం కృషి చేస్తామని అధికారం ఇచ్చిన ప్రజలకు రుణపడి ఎల్లవేళలా సేవకులు గా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు

## కళ్యాణ లక్ష్మి/షాది ముబారాక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి నారాయణఖేడ్ డిసెంబర్ 04**



గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు మరియు పాత్రికేయమిత్రులకు తెలిజేయునది ఏమనగా తేది 5.12.2024 గురువారం నాడు నారాయణఖేడ్ శాసన సభ్యులు పట్లోళ్ల సంజీవ రెడ్డి గారి చేతుల మీదుగా, క్రింద చూపబడిన మండలాల వారిగా చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగును. నారాయణఖేడ్, నిజాంపేట్ మండలాల చెక్కులను గురువారం ఉదయం 10.00గంటలకు,ఎమ్మెల్యే గారి క్యాంపుకార్యాలయం నారాయణఖేడ్ నందు, చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగును, కావున అందరూ లబ్ది దారులు, అదికారులు,ప్రజా ప్రతినిధులు మరియు పాత్రికేయ మిత్రులు సకాలములో విచ్చేసి ఇట్టి కార్యక్రమమును విజయవంతం చేయగలరు. నారాయణఖేడ్ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం

## మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక అందజేత

### తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన సయ్యద్ ఎజాస్ మృతి చెందినందున ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంతం విధుల నుండి ఆ కుటుంబానికి 10,000 పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపిటిసి నర్సింగరావు, తాజా మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్ వార్డు మెంబర్ సలీం, నారాయణ రావు, శంకర్ గౌడ్, యాదగిరి రావు, పాపయ్య చారి ,అబ్బాస్, సయ్యద్ గౌస్, అంజయ్య, జాఫర్, గణేష్, బాసిద్ , తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్, బృందావన్ గార్డెన్ లో శరీర దాత వీరగోని లక్ష్మి సంస్మరణ సభ

### భర్త పెంటయ్య కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపిన మేయర్ తదితర ప్రముఖులు..

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4)**

గత పది రోజుల క్రితం ఉపాధ్యాయ సంఘం నాయకులు, రిటైర్డ్ ఎంఈఓ వీరగోని పెంటయ్య సతీమణి లక్ష్మి మరణించగా ఆమె ఆశయం మేరకు కుటుంబ సభ్యులు పార్థీవ దేహాన్ని చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీకి సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అప్పగించారు..వారి సంస్మరణ సభను కుటుంబ సభ్యులు,సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్, బృందావన్ గార్డెన్ లో నిర్వహించగా,సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ వచ్చిన బంధు మిత్రులకు నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఆ తర్వాత సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను వారి కుమారులు సురేష్ మానస, నరేష్ -కృష్ణవేణి కూతుర్లు అల్లుండ్లు సమత-తిరుపతి సౌజన్య-శ్రీనివాస్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్,సలహాదారులు తాడూరి కరుణాకర్, కరీంనగర్ పట్టణ కన్వీనర్ యస్.రాజకనకయ్య అందజేసి అభినందనలు ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావ్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఘు శంకర్ రెడ్డి,రాజమల్లు, రాజేందర్ కవులు,అన్నవరం దేవేందర్,అల్లం రాజయ్య రచయితలు , రాజకీయ నాయకులు పాల్గొని శరీర దాత లక్ష్మి మంచితనం,ఉద్యమాలలో పాలుపంచుకున్న తీరును గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు.





# సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ

### ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజా పాలన.

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

### మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వెంకటేశ్వర ఆలయంలో పూజలు

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4)**

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా గురువారం కరీంనగర్ లోని వెంకటేశ్వర ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏడాది కాలంలోనే అనేక బృహత్తర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి రికార్డు సృష్టించిందని పేర్కొన్నారు. 11 నెలల్లోనే 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ చేసి స్వతంత్ర భారతదేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గణనీయమైన కీర్తి ప్రతిష్టలు గడించిందని తెలిపారు.అదేవిధంగా 11 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత కూడా ప్రభుత్వం దక్కించుకుందని చెప్పారు. రాష్ట్రంలో సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు ఘన నివాళి**

కరీంనగర్ ఆర్య వైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో టవర్ సర్కిల్ లో మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య మూడో వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి వెలిచాల రాజేందర్ రావు రోశయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ రోశయ్య ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఆర్థిక మంత్రిగా దశాబ్దాల కాలం పనిచేసి అనేక సంస్కరణలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. రోశయ్య చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని తెలిపారు.

**రాచకొండ సీపీ గొట్టే సుధీర్ బాబు తల్లి దశదినకర్మకు హాజరు**

కరీంనగర్ లోని కొండా సత్యలక్ష్మి గార్డెన్ లో జరిగిన రాచకొండ పోలీస్ కమిషనర్ గొట్టె సుధీర్ బాబు తల్లి శాంత దశదినకర్మకు కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు గొట్టే శాంత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ గొట్టే భూపతి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఇతర కుటుంబ సభ్యులను రాజేందర్ రావు పరామర్శించారు.









**పరామర్శ..**

డాక్టర్ ఆకుల శైలజ తండ్రి మృతి చెందగా మంకమ్మ తోటలోని వారి కుటుంబ సభ్యులను మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆకుల శైలజ తండ్రి మృతికి గల కారణాలను రాజేందర్ రావు అడిగి తెలుసుకున్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థ విజ్ఞాన యాత్ర పేరు మీద చేసే కోట్ల రూపాయల దోపిడిని అరికట్టాలి.

### చిన్నపిల్లల సెంటిమెంట్ ను వాడుకుని సొమ్ము చేసుకుంటున్న ఆల్ఫోర్స్.

### ఫిట్నెస్ లేని బస్సులలో చిన్న పిల్లలను హైదరాబాద్ కు తీసుకెళ్తుంది.

### గుంజపడుగు హరిప్రసాద్ బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 4**

ఆల్ ఫోర్స్ విద్యాసంస్థ చేసే దోపిడిని అరికట్టాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ కరీంనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..అల్ఫోర్స్ విద్య సంస్థ విజ్ఞాన యాత్రల పేరు మీద ప్రతి విద్యార్థి దగ్గర రెండు వేల ఒక వంద రూపాయలు వసూలు చేస్తుందని, ఒక్క బస్సులో 60 మందికి పైగా విద్యార్థులను ఎక్కించి వారి దగ్గర నుండి 2100 అంటే ఒక బస్సుకు దాదాపు ఒక లక్ష ముప్పై వేల రూపాయలు వసూలు చేస్తుందని ఇలా ప్రతి సంవత్సరం వందలాది బస్సులను హైదరాబాద్ కు తీసుకెళ్లి తూతూ, మంత్రంగా విజ్ఞాన యాత్రలు జరిపి ప్రతి ట్రిప్పులో 50 లక్షల రూపాయలకు పైగా ఆల్ఫోర్స్ విద్యా సంస్థ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ముక్కుపిండి వసూలు చేస్తుందని గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు...ప్రతి సంవత్సరం ఈ విధంగానే విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర విజ్ఞాన యాత్ర పేరు మీద పేదల రక్తం తాగుతుందని వారు అన్నారు కోట్లాది రూపాయలు ఈ 15 రోజుల లోపలనే ఆల్ఫోర్స్ విద్యాసంస్థల యాజమాన్యం పిల్లల దగ్గర నుండి వసూలు చేసి ఆ డబ్బులను ఎమ్మెల్సీ ఎన్నికలకు ఖర్చు చేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని వారు అన్నారు..పిల్లలను మానసికంగా హింసిస్తే వారు విజ్ఞాన యాత్ర ఫీజు కడదామని పోతే టర్మ్ ఫీజు కూడ ఇప్పుడే కట్టాలి టర్మ్ ఫీజు ముందస్తుగా కడితేనే మీ పిల్లలను విజ్ఞాన యాత్రకు తీసుకుపోతాం అని చెప్పి పిల్లల తల్లిదండ్రుల దగ్గర దోపిడి చేస్తుంది..టర్మ్ ఫీజుకు విజ్ఞాన యాత్ర ఫీజుకు ఎగ్జామ్ ఫీజు కు అసలు ఎక్కడ సంబంధమే లేదు అయినప్పటికీ ఈ రెండు ఫీజులు కట్టిన తర్వాతనే మీ పిల్లలను విజ్ఞాన యాత్రకు తీసుకెళ్తామని అల్ఫోర్స్ విద్య సంస్థ తల్లిదండ్రులను బెదిరిస్తున్నారు..మేము నిన్న చిన్నపిల్లల డాన్స్ అంశం మీద జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేసిన తర్వాత ఆల్ఫోర్స్ విద్యాసంస్థల బాధితులు వందలాది మంది ఫోన్ చేసి వారికి జరిగే దోపిడి వివరాలు చెబుతున్నారు. ఆల్ఫోర్స్ విద్యాసంస్థల దోపిడి మీద అల్ఫోర్స్ ఫైల్స్ సినిమా తియ్యవచ్చును.విజ్ఞాన యాత్ర పేరుతో పిల్లలను ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులలో హైదరాబాద్ దాక తీసుకెళ్తున్నారు. ఫిట్నెస్ లేని బస్సులలో పిల్లలను హైదరాబాదుకు తీసుకు వెళ్లడం అంటే వాళ్ల ప్రాణాలతో చెలగాడం ఆడటమే అవుతుంది పిల్లల ప్రాణాలతో ఆల్ ఫోర్స్ విద్యాసంస్థ చెలగాటమాడుతుంది జిల్లా రవాణా శాఖ అధికారి, ఈ ఆల్ఫోర్స్ విద్యాసంస్థలకు ఉన్న బస్సుల పైన కూడ దృష్టి పెట్టి హైదరాబాద్ కు పర్మిట్ లేకుండా ప్రతి వారం 50 బస్సులకు పైగా పోతున్నాయి.జిల్లా అధికారి రవాణా శాఖ అధికారి మీరు ఆల్ఫోర్స్ బస్సుల ఫిట్నెస్ వాటి కండిషన్ తణికి చెయ్యాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది.ఆల్ఫోర్స్ ఫైల్స్ ని కూడా సిద్ధం చేసి విద్యాసంస్థలను అడ్డం పెట్టుకొని వీరి యాజమాన్యం అక్రమంగా సంపాదించి ఈరోజు రాజకీయాలకు వచ్చి నంగనాచి కబుర్లు చెబుతుంది వీటన్నిటిని కూడా త్వరలోనే ప్రజల ముందు పెడతాం అని చెప్పి బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల నాయకులు శ్రీరాముల రమేష్, తుల భాస్కరరావు, గర్షకుర్తి విద్యాసాగర్, పొన్నం అనిల్ గౌడ్, రయికంటి కిరణ్, జయంత్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు

### సీబీకి చిక్కిన మరో అధికారి

**నిర్మల్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**



ఉమ్మడి అదిలాబాద్ లో ఏసీబీ దాడులు ఉద్యోగులకు కామన్ అయిపోయింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ఎన్నో దాడులు జరిగినప్పటికీ ఏ ఒక్క ఉద్యోగి చలనం లేనట్టుగా ఉంది. వరుస దాడులు జరుగుతున్నప్పటికి ఉద్యోగులలో భయం లేకుండా పోయిందని మరొకసారి రుజువైంది. నిర్మల్ జిల్లాలో సరిగ్గా ఏడాది వ్యవధిలో ఏడు ఏసీబీ కేసులు నమోదైన విషయం మరువకముందే బుధవారం మరొక ఎనిమిదో కేసు నమోదు కావడం గమనార్హం.నిర్మల్ జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ వద్ద గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. రూ.7వేలు లంచం తీసుకుంటుండగా మార్కెట్ కమిటీ వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కొత్త లైసెన్స్ రెన్యువల్ కు పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, ఏడు వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారని, ఇవాళ రూ.7 వేలను కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్ కు బాధితుడు వెంకట్ ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిర్మల్ జిల్లాలో ఏసీబీ అధికారుల వరుస దాడులతో అధికారుల గుండెల్లో దడ పుట్టిస్తుంది.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ

**తిరుమల,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 8 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 60,301 మంది భక్తులు దర్శించుకోగా 20,222 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.32 ఆదాయం వచ్చిందన్నారు. తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఏడో రోజు బుధవారం అమ్మవారు గోవర్ధనగిరిధారియైన శ్రీ కృష్ణుని అలంకారంలో సూర్యప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ అమ్మవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించారు.



# సైబర్ నేరాలు గురించి అవగాహన కల్పించిన డి.ఎస్.పి

**సంగారెడ్డి జిల్లా**
**తెలుగు వెలుగు ప్రతినిధి**

సైబర్ జాగురుకత దివాస్ ను పురస్కరించుకొని, మాస్టర్ డిగ్రీ కళాశాల, సంగారెడ్డి విద్యార్థులకు డిజిటల్ అరెస్ట్, ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్ మరియు ఇంపర్సనేషన్ వంటి సైబర్ నేరాల గురించి అవగాహణ కల్పించిన.. సైబర్ సెల్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి. అనవసర లింక్స్, %ూూఖ% ఫైల్స్ ఓపెన్ చేసి, సైబర్ నేరగాళ్ళు పన్నిన ఉచ్చులో పడొద్దు.. ఈ సందర్భంగా సైబర్ సెల్ డియస్పి వేణు గోపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శ్రీమతి. శిఖాగోయల్ ఐపియస్. గారి ఆదేశానుసారం, సైబర్ నేరాలను అరికట్టడానికి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగురుకత దివాస్ పేరుతో మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.డిసెంబర్ మొదటి బుధవారం సైబర్ జాగురుకత దివాస్ ను పురస్కరించుకొని, "మాస్టర్ డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ మోసాల గురించి అవగాహణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సైబర్ క్రైమ్ అనేది ప్రపంచ వ్యాప్తంగా ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య అని, సైబర్ నేరాలకు గురి అవుతున్న వాళ్ళల్లో అధికంగా విద్యావంతులే అధికం అన్నారు. సైబర్ నేరగాళ్లు వివిధ రకాల ప్రభుత్వ స్కీమ్స్, నఖిలి కరెంట్ బిల్, ఆన్లైన్ లో కొరియర్, లోన్ యాప్ మరియు వివిధ రకాల %ఖుజూన% ఫైల్స్ పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతూ అమాయక ప్రజలను సైబర్ బాధితులుగా చేస్తున్నారన్నారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో గుర్తు తెలియని, కొత్త ఫోన్ నెంబర్ ల నుండి పరిచిత వ్యక్తి వీడియో కాల్ చేసి, వీడియో రికార్డు చేసి బెదిరింపులకు గురిచేయడం జరుగుతుందన్నారు. పోలీసు అధికారులం, కస్టమ్స్ అధికారులం అని కాల్స్ వస్తే భయదపడవద్దని, ఏ పోలీసు అధికారి వీడియో కాల్ చేయరని గుర్తించాలన్నారు. సోషల్ మీడియాలో ఏదైనా కొత్త లింక్ ఓపెన్ చేసే ముందు ఒకటికి, రెండు సార్లు చెక్ చేసుకోవాలని, కొరియర్, పార్సిల్ పేరుతో వచ్చిన కాల్స్ కు %ూూ% చెప్పారాదని అన్నారు. ఆన్లైన్ లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలన్నారు సైబర్ నేరగాళ్లు మారువేషంలో పొంచి ఉంటారాని గుర్తించాలన్నారు. సైబర్ మోసాల నుండి తప్పించుకోవడానికి అవగాహన ఒక్కటే మార్గమని, సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాలకు గురి అయినట్లయితే





వెంటనే 1930 కి కాల్ చేసి గాని, %చీజ్రా% పోర్టల్ %ష్ట్రజూం://షషష.ఎవఎవతీఎతీఱఎవ.స్త్ర శీజ.ఱఅ%/ నందు లాగిన్ అయి ఫిర్యాదు నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో %ఐ4జ% ఇన్స్పెక్టర్ రవి, టెక్నికల్ సపోర్ట్ పర్సన్ రాజలింగం, సంగారెడ్డి టౌన్ ఎస్ఐ ఐటి సెల్ సిబ్బంది మరియు కళాశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గురుకుల పాఠశాలను సందర్శించిన

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్

## కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మెదక్ జిల్లా తెలుగు వెలుగు శివంపేట ప్రతినిధి**

శివంపేట మండలంలో కస్తూర్బా గురుకుల పాఠశాలలో సందర్శించడం జరిగింది సమస్యలపై చర్చించడం జరిగింది విద్యార్థులకు భోజన సదుపాయాల గురించి మరియు నోట్బుక్స్ యూనిఫాంలో వాటర్ సదుపాయాలు విద్యా బోధన గురించి భోజనం గురించి ఆరాధించడం జరిగింది విద్యార్థులతో ఉపాధ్యాయుల తో కలిసి భోజనం చేయడం జరిగింది మరియు హాస్టల్లో సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది . ప్రిన్సిపాల్ గారు కూడా కొన్ని సమస్యలు మా దృష్టికి తీసుకురావడం జరిగింది వాటిని కూడా త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పి తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ మాంతురి రమేష్ కోడకంచి శ్రీనివాస గౌడ్ %జుఇ% ఎంపీటీసీ జంగం వెంకటేష్, తిరుపతి రాథోడ్ నరసింహ చారి శ్రీశైలం నాగేష్ ప్రహ్లాద్ చారి బద్దు నాయక్ పాండ్యా నాయక్ రాజు నాయక్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# మా కార్యకర్తలు, నాయకులు పోరాటం స్ఫూర్తిదాయకం

## ప్రజా సమస్యల పరిష్కారంలో సింహాల్లా పోరాటం : కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేస్తున్నా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజు కాంగ్రెస్ ప్రభుత్వంతో తలపడుతున్న బీఆర్ఎస్ కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న మా పార్టీ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. మరో నాలుగేండ్లు ఈ పోరాటాన్ని ఉధృతంగా ముందుకు తీసుకెళ్లాలని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది. ప్రజలు, మీడియా దృష్టికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పుల గురించి తెలియజేయాలని ఈ సమావేశం నిర్వహించాం అని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నిన్నటికి సంవత్సరం అయింది. బాక్సింగ్ క్రీడలో ఒక సామెత ఉంటది.. ఎంత గట్టిగా పంచ్ విసరగలిగామన్నది కాదు.. ఎంత గట్టిగా పంచ్‌ను విసిరినా తట్టుకుని తిరిగి నిలబడాలన్నది ముఖ్యం. ఇది క్రీడాకారుడికి పరీక్ష. ఆ విధంగా ఈ ఏడాది కాలంలో బీఆర్ఎస్ అనేక ఆటుపోట్లు ఎదుర్కొంది. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలైన, కేసీఆర్‌కు గాయమైనా.. కవితను అరెస్టు చేసి ఐదున్నర నెలలు జైల్లో పెట్టినా, పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించని ఓటమి పాలైనా.. మా పార్టీ జెండా మీద గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరినా.. కేసులు పెట్టినా, అవమానాలకు గురి చేసినా తట్టుకుని నిలబడ్డాం. లగచర్లలో గిరిజన రైతుల పక్షానా నిలబడ్డాం. ప్రజలకు ఏ సమస్య వచ్చినా పోరుబాట పట్టామని కేటీఆర్ గుర్తు చేశారు. బుధవారం తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారింది. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాధితులు తమ వేదనను చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉండాలి.. తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష అని వాలంటీర్లుగా పని చేస్తున్న వారికి, సోషల్ మీడియా సైనికులకు, ప్రతి రోజు కాంగ్రెస్‌తో తలపడుతున్న కార్యకర్తలకు, కేసులకు వెరవకుండా సింహాల్లా పోరాడుతున్న నాయకులకు ధన్యవాదాలు అని కేటీఆర్ తెలిపారు.



# నిర్లక్ష్యంగా కారు నడుపుతూ పలు వాహనాలను ఢీకొట్టి హల్‌చల్

## ప్రమాదంలో ముగ్గురికి గాయాలు.. వాహనాలు ధ్వంసం

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

ఓ వ్యక్తి నిర్లక్ష్యంగా కారును నడుపుతూ పలు వాహనాలను ఢీకొట్టి హల్?చల్? చేసిన ఘటన హైదరాబాద్?లోని హబీబ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బుధవారం ఉదయం 9 గంటల సమయంలో మల్లెపల్లి అన్వర్ ఉలూమ్ కళాశాల వద్ద టయోటా వాహనదారుడు ర్యాష్ డ్రైవింగ్? చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేశాడు. ఈ ప్రమాదంలో ముగ్గురికి స్వల్ప గాయాలు కాగా నాలుగైదు వాహనాలు ధ్వంసమయ్యాయి. అక్కడున్న ప్రజలు చూస్తుండగానే కారు రివర్స్ తీసుకుని అక్కడి నుంచి ఉడాయించాడు. ?ప్రస్తుతం ఈ ఘటన సీసీటీవీ కెమెరాలో రికార్డు కాగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.





# పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు..

## భూ కేటాయింపులపై న్యాయస్థానంలో విచారణ

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పార్టీ కార్యాలయాలకు చౌకగా భూములు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. హైదరాబాద్‌తోపాటు మిగతా జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూములు అమ్మకాలు దక్కించుకున్నారని పిటిషనర్ ప్రస్తావించారు. 500 కోట్లు విలువైన భూమిని కేవలం 5 కోట్లుకు కేటాయించారని వాదించారు. గజం 100 రూపాయలకే కేటాయింపు జరిగినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు, జర్నలిస్టులకు భూ కేటాయింపులపై గత నెల 25న ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పుని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండేళ్లగా ఈ అంశంపై ప్రతివాది మాజీ సీఎం కేసీఆర్ కౌంటర్ దాఖలు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది హైకోర్టు.



# రాష్ట్రంలో రెండు కొత్త బస్ డిపోలు ఏర్పాటు

## అనుమతులు మంజూరు చేసిన తెలంగాణ సర్కారు!

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి రాష్ట్రంలో కొత్త బస్ డిపోలు ఏర్పాటు కాబోతున్నాయి. ఈ మేరకు రేవంత్ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ములుగు, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో కొత్త బస్ డిపోలు ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ కాపీలను త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించనున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి మంచి రోజులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి అడుగు పెట్టిందని మంత్రి పొన్నం వెల్లడించారు. "దాదాపు ఆర్టీసీలో 10, 15 సంవత్సరాల తర్వాత రెండు కొత్త డిపోలను ఇస్తున్నాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రిగా నాకు చాలా సంతృప్తిని ఇస్తున్నది. గత 10, 15 సంవత్సరాలుగా నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని ఈ రోజు లాభాల బాటలోకి తీసుకుపోతున్నాం. తెలంగాణలో మరో రెండు ఆర్టీసీ కొత్త బస్సు డిపోలు మంజూరు చేస్తున్నాం. ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు, నూతన బస్సుల కొనుగోలు, పలు సంస్కరణలు ,కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నం. ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రాలుగా ఉన్న పెద్దపల్లి ములుగు జిల్లా లోని ఏటూరు నాగారంలో రెండు నూతన ఆర్టీసీ బస్సు డిపోలు ఏర్పాటు చేస్తున్నాం" అని పొన్నం వివరించారు. ములుగు, పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసే బస్సు డిపోలకు సంబంధించి ఇప్పటికే ఆర్డర్లు జారీ అయినట్లు మంత్రి పొన్నం తెలిపారు. "కొత్త బస్ డిపోలకు సంబంధించిన ఆర్డర్ కాపీలను త్వరలోనే ఆయా జిల్లాల మంత్రులు అయిన సీతక్క, శ్రీధర్ బాబుకు అందిస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ ముందడుగు వేస్తుందనడానికి ఈ బస్సు డిపోలు నిదర్శనం. రెండు కొత్త డిపోల ద్వారా ఆ ప్రాంత ప్రయాణీకులకు ఎంతో మేలు కలగనుంది. ములుగు జిల్లా మూడు, నాలుగు జిల్లాలకు సరిహద్దు. సమ్మక్క సారలమ్మ కొలువైన ప్రాంతం. తొందరలోనే అక్కడ బస్సు డిపో నిర్మాణం చేపట్టి ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకొస్తాం. పెద్దపల్లి పారిశ్రామిక కేంద్రం. జిల్లా కేంద్రం చేసినప్పటికీ బస్సు డిపో లేదు. అక్కడి శాసనసభ్యుడు, మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు ఈ బస్సును మంజూరు చేస్తున్నాం. ములుగు, పెద్దపల్లి జిల్లా ప్రజలకు రవాణాశాఖ మంత్రిగా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఫ్రీగా ప్రయాణించేలా నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి జీవం పోసినట్లు అయ్యింది. సర్కారు నిర్ణయంతో ఆర్టీసీకి మంచి ఆదాయం అందుతోంది.



# కొణిజేటి రోశయ్యకు పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి

## విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ

## నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్ష

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

హైదరాబాద్ లో మాజీ సీఎం రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. పలు సందర్భాల్లో రోశయ్య తనను ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు.ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్యకు సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్య ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ లో ఏదైనా మంచి ప్రదేశాన్ని గుర్తిస్తే అక్కడ రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్షించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడిందన్నారు."చుక్క రామయ్య,ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీ గా మాట్లాడేందుకు నేను భయపడ్డాను. నీటి పారుదల శాఖ పైన మండలిలో నేను మాట్లాడినప్పుడు నన్ను తన ఛాంబర్ కు పిలిపించుకొని ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య నన్ను ఆనాడు ప్రోత్సహించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించాలి. పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య నాకు సూచించారు" అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయన్నారు. "రోశయ్య కుటుంబం రాజకీయాల్లో లేదు. సీఎంగా, గవర్నర్ గా,వివిధ హొదా ల్లో 50 యేళ్ల పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారు. తమిళనాడు గవర్నర్ గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటారు..కాని రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు. అనాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజం లా వ్యవహారించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు. ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నల నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి స్థానం కోసం ఏ నాడు రోశయ్య తాపత్రయపడలేదు. రోశయ్య నిబద్ధత కారణంగానే అన్ని హొదాలు ఆయన ఇంటికి వచ్చాయి. సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కొవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారు. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తాం. నేను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని స్పష్టం చేశారు.



# ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించండి

## గవర్నర్‌ను కోరిన ఫడ్నవీస్ బృందం

**ముంబై, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

మహారాష్ట్రలో ఎట్టకేలకు కొత్త ప్రభుత్వం కొలువుదీరబోతోంది. ఎన్నికల ఫలితాలు వెలువడి 11 రోజులైనా సీఎం ఎంపికపై పీటముడి వీడకపోవడంతో సస్పెన్స్ కొనసాగింది. చివరకు సీఎం ఎంపికపై మహాయుతి కూటమిలోని మూడు పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదరడంతో ప్రభుత్వ ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. బుధవారం ఉదయం బీజేపీ శాసనసభాపక్షం సమావేశమై దేవేంద్ర ఫడ్నవీస్‌ను తమ నాయకుడిగా ఎన్నుకుంది. మధ్యాహ్నం దేవేంద్ర ఫడ్నవీస్.. కూటమిలోని శివసేన పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, ఎన్సీపీ అధ్యక్షుడు అజిత్ పవార్‌లతో కలిసి మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను కలిసి తమను ప్రభుత్వ ఏర్పాటు ఆహ్వానించాలని కోరారు. తమకు ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన బలం ఉన్నదని చెప్పారు. కాగా దేవేంద్ర ఫడ్నవీస్ రేపు (నవంబర్ 4న) సాయంత్రం దక్షిణ ముంబైలోని అజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతోపాటు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఇద్దరూ ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణస్వీకారం చేస్తారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, వివిధ బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు హాజరుకానున్నారు.



# తిరుమలలో ఇన్‌స్టాగ్రామ్ రీల్‌పై నెటిజన్ల ఫైర్

**తిరుమల, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

తిరుమలకు వెళ్లే దారిలో అలిపిరి గేటు వద్ద ఓ యువతి చేసిన ఇన్‌స్టాగ్రామ్ రీల్ ఇప్పుడు భక్తులకు ఆగ్రహం తెప్పిస్తోంది. అల్లు అర్జున్, సుకుమార్ కాంబినేషన్‌లో వస్తున్న పుష్ప 2 సినిమాలోని కిస్సిక్ పాటకు ఓ యువతి అదిరిపోయే స్టెప్పులు వేస్తూ వీడియో చేసింది. ఆ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసింది. సదరు యువతి ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆ రీల్ వెంటనే వైరల్‌గా మారింది. కానీ అది కాస్త భక్తులకు ఆగ్రహాన్ని తెప్పిస్తోంది. వ్యూస్ కోసం శ్రీవారి సన్నిధిని కూడా వదలడం లేదని భక్తులు మండిపడుతున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో వ్యూస్ కోసం ఇలా తిరుమలలో పిచ్చి పిచ్చి వీడియోలు, ప్రాంక్‌లు చేయడం ఎక్కువైపోయిందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం తమిళనాడుకు చెందిన ఓ ఇన్‌ఫ్లూయెన్సర్ శ్రీవారి క్యూలైన్లలో ప్రాంక్ వీడియో చేశాడు. ఆ తర్వాత మాఢ వీధుల్లో వైసీపీ నేత దివ్వెల మాధురి ఫొటోషూట్ చేయడం దుమారానికి దారి తీసింది. ఇక ఇటీవల తిరుమల మెట్ల మార్గంలో వెళ్తుండగా అదిగో చిరుత అంటూ బిగ్‌బాస్ ఫేమ్, సీరియల్ నటి ప్రియాంక జైన్ చేసిన ప్రాంక్ వీడియో కూడా వివాదాస్పదమైంది. ఇలా ఇటీవల ఇన్‌ఫ్లూయెన్సర్‌లు చేస్తున్న వీడియోలను భక్తులు గుర్తుచేసుకున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని టీటీడీని విజ్ఞప్తి చేస్తున్నారు.



# శబరిమలలో ధర్నాలు, నిరసనలకు అనుమతి నిరాకరణ

## కేరళ హై కోర్టు ఆదేశాలు జారీ

**శబరిమల, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

శబరిమలలో ధర్నాలు, నిరసనలపై కేరళ హైకోర్టు నిషేధం విధించింది. శబరిమల ఆధ్యాత్మిక ప్రదేశం అని, అక్కడ ధర్నాలు, నిరసనలకు అనుమతించలేమని కోర్టు స్పష్టం చేసింది. శబరిమలలో తమ సేవలకు ముందుగానే రుసుము చెల్లించే విధానాన్ని ప్రవేశపెట్టాలన్న ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఆలోచనకు వ్యతిరేకంగా డోలీ కార్మికులు సమ్మె చేపట్టారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ఉత్తర్వులు వెలువడ్డాయి. పంపా, సన్నిధానంలో నిరసనలు, సమ్మెలపై నిషేధం విధించిన హైకోర్టు– అవి భక్తులకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తాయని తెలిపింది. డోలీ కార్మికులకు ఏమైనా ఫిర్యాదులుంటే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించింది. 'శబరిమల ఆధ్యాత్మిక స్థలం. అక్కడ ధర్నా, నిరసనలు ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. దేవస్వమ్ బోర్డు భవిష్యత్?లో ఇది పునరావృతం కాకుండా చూడాలి. ఇక అనేక మంది భక్తులు శబరిమలకు వస్తుంటారు. అందులో వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా ఉంటారు. అలాంటివారికి డోలీ సేవ అందుబాటులో లేకపోతే ఎలా?' అని కోర్టు ప్రశ్నించింది. డోలీ సేవ పొందే యాత్రికుల భద్రతే ముఖ్యమని కోర్టు పేర్కొంది. శబరిమలలో డోలీ సేవలకు యాత్రికులు ముందుగానే రుసుము చెల్లించే విధానాన్ని ప్రవేశపెట్టాలని ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు నిర్ణయించింది. దీనికి నిరసనగా డోలీ కార్మికులు పంపా వద్ద సమ్మెకు దిగారు. ఈ ప్రీ పెయిడ్ విధానం గురించి తమతో సంప్రదింపులు జరపకుండానే బోర్డు ఈ నిర్ణయం తీసుకుందని కార్మికులు ఆరోపించారు. సమ్మె కారణంగా డోలీ సేవలు వినియోగించుకోవాలనుకునే భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. జిల్లా మేజిస్ట్రేట్?తో చర్చించిన తర్వాత డోలీ కార్మికులు నిరసనను విరమించుకున్నారు. తమ డిమాండ్లను రాతపూర్వకంగా ఇవ్వాలని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించారు. సంబంధిత అధికారుల ఎదుట తమ డిమాండ్లను తెలిపేందుకు అవకాశం కల్పిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు సమ్మె విరమించారు. ఇక సమ్మె విరమణతో డోలీ సేవ వినియోగించుకునే యాత్రికులకు ఊరట దక్కినట్లే! హైకోర్టు ఆదేశాల మేరకు డోలీ సేవలను ప్రీ పెయిడ్ విధానంలో ప్రారంభించాలని బోర్డు నిర్ణయించింది. ఇందుకోసం పంపా, నీలిమల వద్ద మూడు కౌంటర్లు ఏర్పాటు చేసింది. కౌంటర్ ద్వారా వసూల్? చేసిన మొత్తాన్ని, తర్వాత డోలీ కార్మికులకు అందజేస్తారు.




# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం

## యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం

- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా ధ్యేయం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేశాం
- యువ వికాసం సభా వేదికపై సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత

**పెద్దపల్లి, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు యువ వికాసం సభా వేదికపై



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్?రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించారు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆద్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో ప్రకృతి ప్రకోపం

## లక్ష చెట్లు విరిగినా..95 రోజుల్లో భూకంపం

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

పచ్చని తాడ్వాయిపై ప్రకృతి కన్నెర్ర చేసినట్లు ఉంది. సుమారు లక్ష చెట్లు కూలిన .. 95 రోజుల్లోనే.. ఆ ప్రాంతం మళ్లీ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీన వచ్చిన వర్షం, ఈదురుగాలులతో.. మేడారం అడవుల్లో సుమారు 85 వేల చెట్లు కూలాయి. దాంట్లో భారీ వృక్షాలు ఉన్నాయి. సుమారు 50 నుంచి వంద ఏండ్ల నాటి మహావృక్షాలు కూడా ఆ నాటి ప్రకృతి ప్రకోపానికి నేలరాలాయి. అయితే ఇవాళ ఆ ప్రాంతమే కేంద్రంగా భూకంపం సంభవించింది. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా 5.3 తీవ్రతతో భూమి కంపించింది. భూమిలో సుమారు 40 కిలోమీటర్ల లోతులో భూకంప తీవ్రత నమోదు అయ్యింది. తాడ్వాయి అడవుల్లో ఆగస్టు 31న జరిగిన ప్రకృతి బీభత్సం కారణంగా రూ. 152.64 కోట్ల నష్టం వాటిల్లిందని అటవీ అధికారులు ఇటీవల అంచనా వేశారు. ఆ నాటి భారీ వర్షానికి బలమైన గాలులు తోడు కావడంతో తాడ్వాయి, ఏటూరునాగారం, గోవిందరావుపేట మండలాల్లోని అడవులకు తీవ్ర నష్టం కలిగింది. 332.02 హెక్టార్లలో 85,125 చెట్లు కూలిపోవడమో, విరిగిపోవడమో జరిగిందని అధికారులు డ్రోన్ ఫొటోలు, వీడియోల ద్వారా అంచనా వేశారు. ములుగు జిల్లాలో జరిగిన ప్రకృతి విపత్తుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సెప్టెంబర్ 11వ తేదీన తన ట్విట్టర్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. సుమారు లక్షకుపైగా చెట్లు



మేడారం అడవుల్లో కూలాయని, వాతావరణ మార్పులు, పర్యావరణ సమస్యలను పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని ఆ ట్వీట్‌లో ఆయన తెలిపారు. ప్రకృతి విపత్తులను అడ్డుకోవాలంటే కలిసికట్టుగా పర్యావరణ సంరక్షణ చేపట్టాలని ఆయన ఆ ట్వీట్‌లో కోరారు. గోదావరి నది సమీపంలో ఉన్న ఈ అటవీ ప్రాంతంపై ప్రకృతి ప్రభావం ఎలా ఉందో శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. నదీ పరివాహక ప్రాంతానికి సమీపంలోనే బొగ్గు గనులు కూడా ఉన్నాయి. దీంతో భూగర్భ నిపుణులు ఈ ప్రాంత సెసిమిక్ యాక్టివిటీపై లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# కూకట్పల్లి వై జంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఒక సంవత్సర కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంలో కూకట్పల్లి నియోజకవర్గంలోని "వై" జంక్షన్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు చేపట్టిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొన్నారు. అనంతరం "వై " జంక్షన్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి, నాయకుల అందరి సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి దినేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు షేరి సతీష్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళలు స్వయంకృషితో ఎదగాలి...

## ఎమ్మెల్యే కృష్ణారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

స్వయంకృషితో ప్రతి ఒక్కరూ ఎదగాలనీ పోటీ ప్రపంచంలో అన్ని రంగాలలో మహిళలే అగ్రగామిగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కె.పి.హెచ్.బి కాలనీ డివిజన్లో వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ చైర్మన్ కుమారస్వామి సహకారంతో సెల్ వెల్ ఫౌండేషన్ సీఎండీ సుబ్బారావు ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా టైలరింగ్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్థంతి సందర్భంగా టైలారింగ్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అన్నారు. టైలరింగ్ లో శిక్షణ తరగతులు పూర్తి చేసుకున్నవారికి సెల్ వెల్ ఫౌండేషన్ వారు 125 మిషన్లు మంది మహిళలకు ఉచితంగా మిషన్లు అందిస్తామన్నారు. తమ వంతుగా 25 మందికి మిషన్లు అందిస్తామనీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గత సంవత్సరం శిక్షణ తరగతులు ఇప్పించి 5వేల మంది మహిళలకు టైలరింగ్ మిషన్లు అందించామని గుర్తు చేశారు. కుమారస్వామి ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు చేపడతారని ఈ శిక్షణ కార్యక్రమంలో ఎలాంటి సహకారం కావాలన్నా తమ వంతు సహాయం చేస్తామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ బాబురావు, రాజేష్ రాయి వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ చైర్మన్ కుమారస్వామి, సెల్వెల్ ఫౌండేషన్ చైర్మన్ సుబ్బారావు, ఉప్పల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

**ములుగు జిల్లాలో భారీ భూకంపం**

**ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం**

**ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీసిన జనం**

**కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి**

**ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత**

**తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం**

**ఏపీ, తెలంగాణలో పలు జిల్లాలో కంపించిన భూమి**

**మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు**

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహరాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం .గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి. గడచిన 50ఏళ్లలో ఇవాళే తొలిసారిగా హైదరాబాద్ పరిధిలో 5 తీవ్రతకు మించి భూకంపం వచ్చింది. 2020 ఏప్రిల్ 24 ఆసిఫాబాద్‌లో 4.8తీవ్రతతో భూకంపం సంభవించింది. దాని తర్వాత మహారాష్ట్రకు చెందిన బాస్మత్‌లో 4.6 తీవ్రతో 2024 మార్చిలో భూకంపం సంభవించింది. 57 ఏళ్ల కిందట భద్రాచలంలో అతిపెద్ద భూకంపం వచ్చింది. ఏప్రిల్ 13, 1969 న రాత్రి 9గంటల ప్రాంతంలో వచ్చిన ఈ భూకంప కేంద్రాన్ని భద్రాచలానికి 14.2 కిలోమీటర్ల దూరంలో గుర్తించారు. అయితే 20 కిలోమీటర్ల లోతున రావడంతో ప్రభావం తక్కువగా ఉంది. 1969లో వచ్చిన భూకంపానికి సంబంధించి ప్రాణనష్టం జరిగినట్లుగా గుర్తించలేదు. హైదరాబాద్ మాత్రమే కాదు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా తీసుకున్నా భూకంపాల తాకిడి ఎక్కువగానే ఉంది. తెలంగాణలో, తెలంగాణకు 300కిలోమీటర్ల పరిధిలో గడచిన 10ఏళ్లలో 17 భూకంపాలు.. 4 కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చాయి. ఇవాళ ములుగులో వచ్చిన భూకంపం 40కిలోమీటర్ల లోతులో రావడం వల్ల తీవ్రత అంతగా తెలియలేదు. ఇది గోదావరి వాయువ్య, ఆగ్నేయ ఫాల్ట్ లైన్స్ పరిధిలో జరిగిందని.. ఈ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఉంటుందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మిలాజీ ఇవాల్టి రిపోర్టులో చెప్పింది. లాతూరు భూకంప కేంద్రం 6కిలోమీటర్ల లోతులో ఉండటం.. మాగ్నిట్యూడ్ కూడా ఎక్కువగా ఉండటం వల్ల దాని ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఒక వేళ ఇదే తీవ్రతతో భూమి పై పొరల్లో వస్తే ఇక్కడ కూడా తీవ్రత హెచ్చుగానే ఉండే అవకాశం ఉంటుంది. కాగా భూకంపం... చాలా భయంకరమైన ప్రకృతి విపత్తు. ఇది వచ్చిందంటే చాలు సమస్తాన్ని తుడిచిపెట్టేస్తుంది. భూకంపం తీవ్రతను బట్టి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తుంటాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఈ విలయం వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఆస్తి నష్టం జరిగింది. ఇక భూకంపం సంభవించిన ప్రాంతాలు కోలుకోవడానికి ఏళ్ల సమయం పడుతుంది. ప్రస్తుతం భూకంపం టర్కీ, సిరియా దేశాలను అతలాకుతలం చేసింది. ఈ రెండు దేశాల్లో ఈ విపత్తు కారణంగా ఇప్పటివరకు 4500 మంది మరణించారు. 14వేల మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆస్తి నష్టం ఎంతో ఇంకా అంచనా వేయలేదు. ఇప్పుడు ప్రపంచమంతా దీని గురించే మాట్లాడుకుంటోంది. ఈ క్రమంలో ఈ భూకంపాలు ఎలా వస్తాయో? దీనికి కారణాలేంటో తెలుసుకుందాం. భూమి లోపల అకస్మిక కదలికల కారణంగా భూకంపాలు సంభవిస్తుంటాయి. భూకంపం అనేది భూమి యొక్క క్రస్ట్‌లో అకస్మాత్తుగా విడుదలయ్యే స్ట్రెయిన్ ఎనర్జీ (ఒత్తిడి శక్తి). దీని ఫలితంగా భూమి లోపలి నుంచి బయటకు షేక్ చేసే తరంగాలు ఏర్పడతాయి. క్రస్ట్ లో ఏర్పడే ఒత్తిళ్లు చాలా వరకు రాతి పొర వరకు మాత్రమే వస్తాయి. రాతి పొర వాటిని పైకి రానీయకుండా చేస్తుంది. అయితే రాతి పొరను మించిపోయిన ఒత్తిడి వచ్చినప్పుడు... బలహీన



ప్రాంత్షాన్ని టార్గెట్ చేస్తుంది. అప్పుడు భూకంపం ఏర్పడుతుంది. భూకంపం వచ్చినప్పుడు శక్తివంతమైన తరంగాలను విడుదల అవుతాయి. వీటిని సీస్మిక్ తరంగాలు అంటారు. రాయి విసిరితే నీటిలో అలలు ఏర్పడినట్లే... భూకంప తరంగాలు భూమి లోపల, ఉపరితలంపై ప్రయాణిస్తాయి. అందులో రకాలు ఉంటాయి. అన్ని తరంగాలు అన్ని ప్రాంతాల్లో ప్రయాణించలేవు. తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే తమ అంచనా ప్రకారం భూ ప్రకంపనల తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో నమోదైందని తెలిపారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా, గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయని ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపైనే ఎక్కువ ప్రభావం ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు భూకంప ప్రభావం ఉంటుందని అన్నారు. అందువల్లే హైదరాబాద్‌లో భూమి కంపించిందని వివరించారు. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదని సూచించారు

**అందుకే వాటిని రెండుగా విభజించవచ్చు.**

1. బాడీ తరంగాలు 2. ఉపరితల తరంగాలు

బాడీ వేవ్స్ భూమి లోపలి నుంచి ప్రయాణిస్తాయి. అవి భూకంపం కేంద్రం వద్ద పుట్టి.. చాలా వేగంతో ట్రావెల్ చేస్తాయి. వీటిని పీ, ఎస్ తరంగాలుగా విభజిస్తారు.

ఉపరితల తరంగాలు భూకంపం ఏర్పడిన తర్వాత భూమి ఉపరితలంపై ప్రయాణించే తరంగాలు. భూకంపాల వల్ల జరిగే విధ్వంసానికి ప్రధానంగా ఈ వేవ్స్ కారణమవుతాయి.

పీ తరంగాలనే ప్రాథమిక తరంగాలు అని కూడా అంటారు. భూకంపం సంభవించినప్పుడు సీస్మోగ్రాఫ్‌లను తాకే మొదటి తరంగాలు కాబట్టి వీటికి ప్రాథమిక వేవ్స్ అంటారు. ఇవి స్ట్రైట్‌గా ట్రావెల్ చేస్తాయి. ఎస్ తరంగాలను సెకండరీ వేవ్స్, షియర్ వేవ్స్ అని అంటారు. ఇవి సీస్మోగ్రాఫ్‌ను తాకిన రెండో తరంగాలు. అందుకే వీటికి సెకండరీ వేవ్స్ అని పిలుపుస్తారు. ఇవి అలలు మాదిరిగా ఘన పదార్థాల ద్వారా మాత్రమే ప్రయాణిస్తాయి. భూమి లోపల ఉంటే మైన్స్ గుర్తించడానికి ఈ ఎస్ తరంగాలు ఉపయోగపడతాయి. భూమి అనేక పొరలతో కూడి ఉంటుంది. భూమిపైన పొర ఖండాల వద్ద 25 నుంచి 70 కి.మీ. వరకు.. మహాసముద్రాల కింద 5 నుంచి 10 కి.మీ వరకు మందంగా ఉంటుంది. ఈ పొర చాలా క్లిష్టంగా, రాళ్లతో కూడి ఉంటుంది. క్రస్ట్ కింద దాదాపు 2900 కి.మీ లోతులో మాంటిల్ ఉంటుంది. ఇది దట్టమైన సిలికేట్ శిలలతో ఉంటుంది. భూకంపాల నుంచి వచ్చే పీ, ఎస్ తరంగాలు రెండూ మాంటిల్ గుండా ప్రయాణిస్తాయి. దాదాపు 2900 కి.మీ లోతులో మాంటిల్ మరియు ఎర్త్ కోర్ మధ్య సరిహద్దు ఉంది. కోర్ ఇనుముతో కూడి ఉంటుంది. ఇది 103చి మరియు 143చి మధ్య దూరం వద్ద 'షాడో జోన్' సృష్టించే భూకంప తరంగాలను వక్రీభవనం చేస్తుంది. భూమి బయటి పొర టెక్టోనిక్ ప్లేట్లు అని పిలిచే 15 ప్రధాన స్లాబ్‌లతో విభజించి ఉంటుంది. ఈ స్లాబ్‌లు లిథోస్పియర్‌ను ఏర్పరుస్తాయి, ఇది క్రస్ట్ (కాంటినెంటల్ మరియు ఓషియానిక్) మరియు మాంటిల్ యొక్క ఎగువ భాగాన్ని కలిగి ఉంటుంది. టెక్టోనిక్ ప్లేట్లు ఒకదానికొకటి సాపేక్షంగా చాలా నెమ్మదిగా కదులుతాయి, సాధారణంగా సంవత్సరానికి కొన్ని సెంటీమీటర్లు కదులుతాయి. అయితే ఈ కదలికలు ఎక్కువగా ఉంటే ప్లేట్ సరిహద్దుల వద్ద డిఫర్మేషన్ కు కారణమవుతుంది. దీని ఫలితంగా భూకంపాలు సంభవిస్తాయి. చాలా భూకంపాలు టెక్టోనిక్ ప్లేట్ సరిహద్దులతో సంబంధం కలిగి ఉన్నాయని పరిశోధనలు చెప్తున్నాయి. భూకంపాలు రావడానికి మానవ తప్పిదాలు కూడా ఒక కారణం అంటున్నారు శాస్త్రవేత్తలు. పర్యావరణ సమతుల్యం దెబ్బతినడం, భూగర్భ జలాన్ని అధిక మొత్తంలో దుర్వినియోగం చేయడం. అడవుల్లో చెట్లను నరికివేయడం వంటి వాటి వల్ల కూడా భూకంపాలు సంభవించే అవకాశం ఉంది. పెద్ద పెద్ద ప్రాజెక్టుల్లో ఉన్న వందలాది ఘనపు మైళ్ల నీటి ఒత్తిడి భూమిపై పడడం వల్ల భూగర్భంలో మార్పులు జరిగి భూమి కంపిస్తుంది. భూమి తన చుట్టూ తాను తిరుగుతున్న సమయంలో భూమి అంతర్గత పొరల్లో సర్దుబాట్ల ఫలితమే ఈ ప్రకంపనలు జరగడానికి కారణమని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# అసోంలో బీఫ్ బ్యాన్

## అసోం ప్రభుత్వం కీలక నిర్ణయం

**అసోం, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హొటళ్లు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాల్లో గొడ్డు మాంసం విక్రయించడాన్ని, తినడాన్ని నిషేధిస్తున్నట్లు సీఎం హిమంత బుధవారం ప్రకటించారు. 'రెస్టారెంట్లు, హొటళ్లు, బహిరంగ ప్రదేశాల్లో గొడ్డు మాంసం విక్రయించడాన్ని, తినడాన్ని నిషేధించాలని నిర్ణయం తీసుకున్నాం' అని మీడియా సమావేశంలో సీఎం చెప్పారు.కాగా, రాష్ట్రంలో ఇప్పటికే గొడ్డు మాంసం వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. అయితే ఆ చట్టాన్ని సవరించి కొత్త నిబంధనలను చేర్చాలని రాష్ట్ర మంత్రివర్గం తాజా సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఫ్? వ్యవహారంపై కొద్దిరోజులుగా అసోంలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ నేపథ్యంలో హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాసేపటికే కాంగ్రెస్?కు అధికార పక్షం ఓ సవాలు విసిరింది. "బీఫ్? బ్యాన్?ను కాంగ్రెస్ సమర్థించాలి. లేదంటే ఆ పార్టీ నేతలు పాకిస్థాన్? వెళ్లిపోవాలి" అని ట్వీట్ చేశారు అసోం మంత్రి పిజూష్ హజారికా.






# రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.



# నిలుపు మోసం చేసిన రేవంత్

## కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకు కాంగ్రెస్ పబ్లిసిటీ : మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

గతంలో కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేసన్లను కాంగ్రెస్ ప్రభుత్వం పబ్లిసిటీ చేసుకుంటుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఏడాది కాలంలో యువతకు లభించింది వికాసం కాదని విలాపమే అని అన్నారు. ఎన్నికల ముందు మాయమాటలు చెప్పి యువతను నిలువునా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లుగా కాంగ్రెస్ పబ్లిసిటీ చేసుకుంటుందని కేటీఆర్ మండిపడ్డారు. 55, 143 ఉద్యోగాలు భర్తీ చేసినట్లు కాంగ్రెస్ బడాయి మాటలు చెబుతుందని విమర్శించారు. ఏడాదిలో కాంగ్రెస్ భర్తీ చేసింది కేవలం 12,527 ఉద్యోగాలు మాత్రమే అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు ఉద్యోగ నియమాక పత్రాలు ఇస్తూ గొప్పలు చెబుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలు మరిచి.. నిరుద్యోగ యువతను మోసం చేయాలని చూస్తే కాంగ్రెస్ కు అధోగతే అని హెచ్చరించారు. కాంగ్రెస్ యువతకు, నిరుద్యోగులకు ఇచ్చిన ప్రతి హామీని గుర్తు చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. జాబ్ క్యాలెండర్ జాడ లేదు.. 2 లక్షల ఉద్యోగాల ఊసు లేదని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చింది 12,527 మాత్రమే అని తెలిపారు. కాంగ్రెస్ ఇంకా 1,87,473 ఉద్యోగాలు తెలంగాణ నిరుద్యోగులకు బాకీ ఉందని వివరించారు. ఏరు దాటాక తెప్ప తగిలేసినట్లు, అధికారం వచ్చాక కూడా అబద్దాలతో కాలం గడుపుతున్నారని విమర్శించారు. నిజం నిప్పులాంటిదని.. కాంగ్రెస్ మోసాలకు తెలంగాణ జవాబు చెబుతుందని స్పష్టం చేశారు. జాగో తెలంగాణ యువత అని పిలుపునిచ్చారు.



# వృద్ధురాలికి కల్లు తాగించి బంగారు, వెండి నగలు కాజేసిన దంపతులు

## మెదక్ జిల్లా రామాయంపేటలో ఘటన

**రామాయంపేట, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**




మెదక్ జిల్లా రామాయంపేటలో ఓ వృద్ధురాలికి కల్లు తాగించి బంగారు, వెండి ఆభరణాలను కాజేసిన భార్యాభర్తలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్?కు తరలించారు. రామాయంపేట సర్కిల్ పోలీసు స్టేషన్?లో సీఐ వెంకట్? రాజు గౌడ్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. గత నెల (నవంబర్) 30వ తేదిన చెల్లాపూర్ గ్రామానికి చెందిన బండ్ల నర్సవ్వ అనే వృద్ధురాలికి మాయ మాటలు చెప్పి మద్యం కల్లు తాగించి ఆమె ఒంటిపై ఉన్న బంగారం, వెండి నగలతో పాటు రూ.30 వేల నగదును ఇద్దరు దంపతులు దొంగిలించారు. ఈ క్రమంలో బాధితురాలు నర్సవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు రామాయంపేట పోలీసులు తెలిపారు. ఖాజాపూర్ గ్రామానికి చెందిన ధరావత్ శీను, ఆయన భార్య ధరావత్ భూలీలను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఓ మధ్యవర్తి వద్ద తాకట్టు పెట్టిన ఒక జత బంగారం కమ్మలు, గుండ్లు, వెండి కడియాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఈ దొంగలను పట్టుకునే విషయంలో సహకరించిన ఆటో డ్రైవర్ మక్కల మహిపాల్?ను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# నిందితున్ని వలపన్ని పట్టుకున్న పోలీసులు

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

మాదక ద్రవ్యాల కేసులో ఓ నిందితుడిని అరెస్ట్ చేసేందుకు తెలంగాణ పోలీసులు మహారాష్ట్ర వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ నిందితుడు చేసిన పనులు అచ్చం సినిమాను తలపించాయి. నిందితుడు తప్పించుకునే క్రమంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు నిందితుడు పదో అంతస్తు బాల్కనీ నుంచి దూకేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో చాలాసేపు ఉత్కంఠ నెలకొంది. తీవ్రంగా శ్రమించి పోలీసులు చివరకు అతడ్ని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.హైదరాబాద్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో మతీన్ ప్రధాన నిందితుడు. ఏడు నెలలుగా పరారీలో ఉన్న మతీన్?, మహారాష్ట్రలోని ఠాణెలో ఉన్నట్లు తెలంగాణ పోలీసులకు సమాచారం అందింది. దీంతో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ వారెంట్ రెడీ చేసుకుని అక్కడికి వెళ్లారు. మహారాష్ట్రలోని స్థానిక కాశీమీరా పోలీస్‌స్టేషన్ సిబ్బంది సహకారంతో మతీన్ కోసం సోమవారం (డిసెంబర్? 02) మీరా రోడ్ ప్రాంతానికి వెళ్లారు. అక్కడి ఓ అపార్టుమెంట్‌లోని పదో అంతస్తులో నిందితుడు ఉన్నట్లు తెలుసుకున్నారు. మెల్లగా గుట్టు చప్పుడు కాకుండా అపార్ట్?మెంట్?లోకి ప్రవేశించారు.నిందితుడు నివాసం ఉన్న ఇంటి తలుపు తట్టారు. పోలీసులు తన కోసమే వచ్చారని నిందితుడు మతీన్? విషయాన్ని గ్రహించాడు. ఇక తప్పించుకునే క్రమంలో బాల్కనీలోని గ్రిల్స్ తీసి అక్కడి నుంచి దూకేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడితో మాట్లాడుతూనే స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది బాల్కనీ పక్కన ఓ పెద్ద వల ఏర్పాటు చేశారు. కొందరు పోలీసులు అతడిని మాటల్లో పెట్టి అపార్ట్‌మెంట్ లోపలికి వెళ్లి పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. ఠాణె న్యాయస్థానంలో హాజరు పరిచిన అనంతరం హైదరాబాద్‌కు తీసుకురానున్నారు.మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం అని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పలుమార్లు హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు మాదక ద్రవ్యాల సరఫరాపై నిఘాను మరింత పటిష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసుల్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది.



# వచ్చే ఏడాది నుంచి పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

ప్రతి ఏడాది దీక్షా దివస్ సందర్భంగా నవంబర్ 29 నుంచి డిసెంబర్ 9 వరకు విస్తృతంగా సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ లిటరేచర్ ఫెస్టివల్‌ను హైదరాబాద్ సహా పాత జిల్లాల కేంద్రంగా నిర్వహిస్తాం. సాహిత్య కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు చేసుకుందామని కేటీఆర్ చెప్పారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత సంస్కృతి, భాషపరంగా తెలంగాణ ఔన్నత్యాన్ని చెప్పుకునే విషయంలో కొంతమేర సఫలం అయ్యాం. బతుకమ్మ, బోనాల పండుగను రాష్ట్ర పండుగగా అధికారికంగా జరుపుకున్నాం. తెలంగాణ చరిత్రను, ఉద్యమకారులను సిలబస్‌లో పెట్టుకున్నాం. అదే మాదిరిగా యూనివర్సిటీలకు గొప్ప నాయకులు పేర్లు పెట్టుకున్నాం. పీవీ నరసింహారావు, ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీ నారాయణరావు, కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి గొప్ప మేధావుల పేర్లు పెట్టుకున్నాం. కొత్త జిల్లాలకు కూడా ఉద్యమకారుల పేర్లు పెట్టుకున్నాం.. అలా తెలంగాణ చరిత్రను వెలుగెత్తే చాటే ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ తెలుగు మహాసభలు కేసీఆర్ నాయకత్వంలో మూడు రోజులు ఘనంగా నిర్వహించాం. రచయితలు, కవులను ఘనంగా సన్మానించుకున్నాం. సాంస్కృతిక సారథి పెట్టి రసమయి బాలకిషన్‌ను చైర్మన్‌గా నియమించి, 500 మంది కళాకారులకు ప్రభుత్వ కొలువులు ఇచ్చాం. ప్రాజెక్టులు కట్టుకుంటే.. ఆయా ప్రాంతంలో ఉండే దేవుళ్ల పేర్లు పెట్టుకున్నాం. కానీ మన పార్టీ నాయకుల పేర్లు పెట్టుకునే ప్రయత్నాలు జరగలేదు. మన డబ్బా మనమే కొట్టుకునే ప్రయత్నం జరగలేదు. ప్రాంతం శాశ్వతం.. అధికారం శాశ్వతం కాదు. తెలంగాణ శాశ్వతం కాబట్టి తెలంగాణ చరిత్ర శాశ్వతంగా గొప్పగా నిలవాలని ఈ ప్రయత్నం చేశాం. కేసీఆర్ పేర్ల మీద ఎలాంటి కార్యక్రమాలు చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళోజీ కళాక్షేత్రం వరంగల్‌లో కట్టినా.. ఇతర జిల్లాల్లో కాళోజీ కళాభారతి పేరిట నిర్మించాం. సాహితీవేత్తలకు, రచయితలకు పెద్దపీట వేశారు కేసీఆర్. గ్రంథాలయాలు కొత్తవి ఎన్నో ప్రారంభించుకున్నాం. ఇంకా జరగాలి అని తెలంగాణ సమాజం కోరుకుంటుంది అని కేటీఆర్ తెలిపారు.



# పోలవరం భూసేకరణ, పునరావాసం బకాయిలు విడుదల


## భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల

## డిసెంబర్ రెండో వారంలో చంద్రబాబు పర్యటన

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలకమైన పునరావాసం, పరిహారం, భూసేకరణల కోసం ప్రభుత్వం రూ. 996 కోట్లను విడుదల చేసింది. 2026నాటికి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును ఒక యజ్ఞంలా, 2027 నాటికి నిర్మాణం పూర్తి చేసేలా సీఎం చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు మంత్రి నిమ్మల తెలిపారు. డిసెంబర్ రెండోవారంలో ముఖ్యమంత్రి పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. అదేరోజు పోలవరం నిర్మాణానికి సంబంధించిన టైమ్ షెడ్యూల్ ను కూడా విడుదల చేయనున్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఒక రోజు గానీ, ఒక గంట గానీ వృథా కాకూడదని సీఎం చెప్పారని మంత్రి వివరించారు. 10 రోజుల్లో మరింత క్లారిటీ తీసుకుని షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందన్నారు.పోలవరం ఆర్ అండ్ ఆర్, భూసేకరణకు సంబంధించిన రూ.996 కోట్ల పెండింగ్ నిధులను విడుదల చేసేందుకు సీఎం ఆదేశాలు జారీ చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో పోలవరం ప్రాజెక్టు 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిందని మంత్రి వివరించారు. పోలవరం విషయంలో అంతర్రాష్ట్ర సమస్యలకు సంబంధించి చత్తీస్ ఘడ్, ఒడిశా రాష్ట్రాలతో చర్చలు జరపాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని కచ్చితంగా పోలవరం ఫలాలు రాయలసీమ, ఉత్తరాంధ్రలకు కూడా అందిస్తామన్నారు.రాయలసీమకు లైఫ్ లైన్ వంటి హంద్రీ-నీవా ప్రాజెక్టును గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.5 కూడా కేటాయించలేదని ఆరోపించారు. హంద్రీ-నీవాను పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ నెలలో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం జరుగుతుందన్నారు. హంద్రీ-నీవా ప్రధాన కాల్వ విస్తరణ, లైనింగ్ పనులు మొదలుపెడతామన్నారు. డిసెంబర్-జనవరి నెలల్లో హంద్రీ-నీవా పనులు ప్రారంభిస్తారు.4 లక్షల ఎకరాలకు సాగునీరు, 30 లక్షల మందికి తాగునీరు అందించే బహుళార్థక ప్రాజెక్టు చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్ట్ కు రూ.73 కోట్ల పెనాల్టీ విధించారని గుర్తు చేశారు. 3 నెలల్లో అనుమతులు తీసుకోవాలని చెప్పినా, పట్టించుకోకపోవడంతో 3 సంవత్సరాలు ప్రాజెక్ట్ పనులు నిలిచిపోయాయన్నారు. దీంతో చింతలపూడి ప్రాజెక్టును ప్రశ్నార్థకం చేసేశారన్నారు.ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లు పాలకులు మొద్దు నిద్రపోయారని, అవాస్తవాలు-అసత్యాలు వెల్లడించారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రులు, ఎమ్మెల్యేలు వెలిగొండ ప్రాజెక్టును సందర్శించి వాస్తవ పరిస్థితిని సమీక్షించారని, వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయాలంటే రూ.3 వేల కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి తీసుకొచ్చారన్నారు. 2024 ఎన్నికల సమయంలో రైతులను కూడా దగ్గరకు రానీయకుండా ప్రాజెక్టును అంకితం చేస్తున్నామని అసత్య ప్రచారాలు చేశారన్నారు. 2026 జూన్ కల్లా వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు తీసుకొచ్చే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు.తాత్కాలిక ప్రయోజనాలు కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాలకు పెద్దపీట వేసేలా.. ప్రతి ఎకరాకు నీళ్లిచ్చేలా, ప్రతి గ్రామానికీ తాగునీరందించేలా వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు. ఇటీవల వర్షాలు, వరదలు వచ్చినప్పుడు 11 వేల టీఎంసీలు నీళ్లు రాష్ట్రానికి వచ్చినా వాటిలో 954 టీఎంసీలు మాత్రమే వాడుకున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టాలన్నా లక్ష్యంతో.. వరదలొచ్చినా, కరువు కాటకాలొచ్చినా రాష్ట్రాన్ని కాపాడాలన్న ముందుచూపుతో వాటర్ పాలసీ తీసుకురావడం జరుగుతోందన్నారు.ఆర్థిక సమస్యలు ఎన్ని ఉన్నా .. సవాళ్లెన్ని ఎదురైనా గోదావరి - కృష్ణా - పెన్నా నదుల అనుసంధానం పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి ముందుకు వెళ్తున్నారని గోదావరి - కృష్ణా - బనకచర్ల ప్రాజెక్టు ఇదొక గేమ్ ఛేంజర్ అని స్పష్టం చేశారు. వృథాగా సముద్రంలో కలుస్తున్న వరద జలాలను మళ్లించి ప్రతి ఎకరాకూ సాగునీరందించాలంటే నదుల అనుసంధానం జరగాల్సిందేనన్నారు. రాష్ట్రం రూపు రేఖలు మార్చే నదుల అనుసంధానాన్ని 2-3 ఏజెన్సీలతో తక్కువ ఖర్చుతో చేపట్టేలా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

...



# నిధుల దుర్వినియోగంపై ఏపీ సీఐడీ మాజీ చీఫ్ పై సస్పెన్షన్ వేటు

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

ఏపీ సీఐడీ మాజీ చీఫ్ సంజయ్‌పై వేటు పడింది. నిధుల మళ్లింపుతో పాటు అధికార దుర్వినియోగం అభియోగాలపై సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. సర్వీసు నిబంధనల ఉల్లంఘించినందుకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సంజయ్ పదవిలో ఉండగా టెండర్లు లేకుండా ల్యాప్‌టాప్‌లు, ఐపాడ్‌లు కొనుగోలు చేశారని, అగ్నిమాపకశాఖ డీజీగా ఉన్నప్పుడు నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనని సస్పెండ్ చేసిన ప్రభుత్వం, విచారణ పూర్తయ్యే వరకు విజయవాడ వదిలి వెళ్లవద్దని సంజయ్‌కు ఆదేశాలు జారీ చేసింది. అఖిలభారత సర్వీసుల నియమావళిలోని 3 (1) సెక్షన్ ప్రకారం ఈ సస్పెన్షన్ విధించింది. అనుమతి లేకుండా ఆయన విజయవాడ విడిచి వెళ్లకూడదని ఆదేశించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీచేశారు. సీఐడీ అదనపు డీజీగా, ఏపీ విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖలో డీజీగా సంజయ్ పనిచేశారు. విధుల్లో ఉండగా ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. అఖిల భారత సర్వీసుల క్రమశిక్షణ, రూల్ 1969లోని నిబంధన3(1) కింద సస్పెన్షన్ ఆదేశాలు జారీ చేసింది. అగ్నిమాపక శాఖలో డీజీగా ఉండగా టెండర్ల ప్రక్రియలో అక్రమాలతో పాటు నిబంధనల అమలులో అవకతవకలకు పాల్పడినట్టు విజిలెన్స్ విభాగం గుర్తించింది. అగ్ని పోర్టల్లో ఎన్వోసీలను జారీ చేయడం, హార్డ్ వేర్ సరఫరా కోసం రూ.2.29కోట్ల ఒప్పందాన్ని సౌత్రికా టెక్నాలజీస్ అండ్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు.

........



# మిద్దె కూలి ఒకే కుటుంబంలో ముగ్గురు మృతి

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

ఏపీలోని అనంతపురం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బుధవారం తెల్లవారుజామున జిల్లాలోని కుందుర్పిలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఒక ఇంటిపై నీరు నిలిచి దెబ్బతింది. దీంతో బుధవారం ఉదయం మిద్దె ఒక్కసారిగా కుప్పకూలడంతో అందులో ఉన్న ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి చెందారు. మృతులను గంగన్న, శ్రీదేవి, సంధ్యగా పోలీసులు గుర్తించారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.



# ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై వ్యతిరేకత

## ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదు

## కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు

## సూపర్ సిక్స్ లేదు.. సెవెన్ లేదని జగన్ ఎద్దేవా

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు గుప్పించారు. ప్రభుత్వంపై ప్రజల్లో విపరీతమైన వ్యతిరేకత ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన ఆరు నెలల వ్యవధిలోనే ఇంత వ్యతిరేకత రావడం ఎప్పుడూ చూడలేదని చెప్పారు. సూపర్ సిక్స్ లేదు, సెవెన్ లేదని... కూటమి నేతలను ప్రజలు ఎక్కడికక్కడ ప్రశ్నించే పరిస్థితులు వచ్చాయని అన్నారు. తాడేపల్లిలో పార్టీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, జిల్లాల అధ్యక్షులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యమైపోయాయని జగన్ అన్నారు. ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్ లో ఉందని... జనవరి వస్తే రూ. 2,800 కోట్లు పెండింగ్ అవుతుందని చెప్పారు. వసతి దీవెనకు రూ. 1,100 కోట్లు పెండింగ్ లో ఉందని అన్నారు. తొమ్మిది నెలలుగా ఆరోగ్యశ్రీ బకాయిలు ఉన్నాయని చెప్పారు. నాలుగు నెలలుగా 104, 108 ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదని అన్నారు. కరెంటు ఛార్జీలను బాదే పనులు మొదలయ్యాయని విమర్శించారు. వర్షాల దెబ్బకు రైతులు కుదేలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. ప్రశ్నించే వారిపై తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉన్న రేటు కంటే డబుల్ రేట్ కి ఇసుక అమ్ముతున్నారని అన్నారు. మద్యం షాపులను చంద్రబాబు, ఆయన మనుషులు చేతిలోకి తీసుకున్నారని ఆరోపించారు. ఒక్కో బెల్టు షాపుకు రూ. 2 నుంచి 3 లక్షలకు వేలం పాట పెడుతున్నారని చెప్పారు. ప్రజల తరపున గళం విప్పాల్సిన సమయం వచ్చిందని... జిల్లాల అధ్యక్షులు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.



# జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నా

## సెకీ ఒప్పందాలపై ఏసీబీకి ఫిర్యాదు చేస్తాం

## పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటన

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

అదానీ ముడుపుల కేసు వ్యవహారంలో మాజీ సీఎం జగన్ పై ఏసీబీకి ఫిర్యాదు చేస్తామని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటన చేశారు. జగన్ అవినీతి, నిర్లక్ష్యాన్ని మాత్రమే ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. తాను పర్సనల్ గా మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి కూడా అడుగు బయటపెట్టరంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. అదానీతో చేసిన ఒప్పందాన్ని చంద్రబాబు ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అసలు డీల్ రద్దు చేయడానికి చంద్రబాబు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 6 నెలలు అయిందని%ొ% మరి మీ సూపర్ సిక్స్ ఎక్కడ? అని షర్మిల నిలదీశారు. సూపర్ సిక్స్ పథకాలను కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సూపర్ సిక్స్ ప్రకటన చేసే నాటికి గత సీఎం జగన్ 8 లక్షల కోట్లు అప్పులు చేసి పెట్టారని%ొ%ఈ విషయం చంద్రబాబు కి తెలుసన్నారు."రైతుకి 20 వేల ఆర్థిక సహాయం అన్నారు. 20 లక్షల మందికి ఉద్యోగాలు అన్నారు.. ఎప్పుడు ఇస్తారో తెలియదు. 20 లక్షల ఉద్యోగాల విషయంలో ఎప్పుడు కల్పిస్తారు.. టైమ్ బాండ్ అంటూ ఏమీ లేదు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అన్ని 15 వేలు ఇస్తా అన్నారు.. ఈ ఏడాది గడిచి పోయింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదు" అని విమర్శలు గుప్పించారు.అదానీ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 1750 కోట్లు ముడుపులు తీసుకున్నారని షర్మిల చెప్పారు."ఈ అంశంపై అమెరికా కోర్టుల్లో కేసు నమోదు అయింది. ఇంత జరిగినా కూటమి ప్రభుత్వం ఎటువంటి చర్యలు లేవు. చంద్రబాబు.. అదానీ పేరు కూడా ఎత్తడం లేదు. జగన్ కి చంద్రబాబు కి ఏమిటి తేడా ? జగన్.. రాష్ట్రాన్ని సొంత ప్రయోజనాల కోసం తాకట్టుపెట్టాడు. నా పేరు లేదు అని జగన్ అతి తెలివిగా మాట్లాడాడు. అప్పుడు చీఫ్ మినిస్టర్ అంటే జగన్ కాదా ? మీది అతి తెలివినా? వెర్రితనమా ? రాష్ట్రానికి 25 ఏళ్లు అదానీ పవర్ ఒక భారంపక్క రాష్ట్రాల్లో 1.99 పైసలు అమ్ముతుంటే...ఇక్కడ 2.49 పైసలు ఎక్కువ పెట్టీ ఎందుకు కొన్నారు?" అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. "జగన్ గారు ఎందుకు 25 ఏళ్లకు అదానీ తో ఒప్పందం చేశారు..? టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అదానీ డీల్ పెద్ద కుంభకోణం అని ఆందోళన చేసింది. కోర్టు లో కూడా కేసులు వేసింది. పెద్ద ఎత్తున ముడుపులు అందాయని పయ్యావుల కేశవ్ ఆరోపణలు చేశాడు. మరి మీరు అధికారంలో ఉన్నారు. ఈ విషయం పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ? అన్ని ఆధారాలు దగ్గర పెట్టుకొని ఎందుకు మౌనంగా ఉన్నారు ? మీరు జగన్ చేసిన డీల్స్ రద్దు చేయలేదు అంటే... అవి సక్రమం అని ఒప్పుకుంటారా ? లేక అదానీ కి చంద్రబాబు బయపడుతున్నారా?" అని షర్మిల నిలదీశారు. వైసీపీ నేతల వ్యాఖ్యలకు షర్మిల కౌంటర్ ఇచ్చారు. తాను మాట్లాడేది పర్సనల్ కాదని చెప్పుకొచ్చారు. "నేను పర్సనల్ మాట్లాడితే జగన్ ఇంట్లో నుంచి అడుగు బయటపెట్టడు. మీరు మొత్తం రాష్ట్రాన్ని దోచేశారు. రుషికొండను లేకుండా చేశారు. మీ నిర్లక్ష్యాన్ని, అవినీతిని మాత్రమే నేను ప్రశ్నించాయ 1750 కోట్ల ముడుపులు అడిగితే పర్సనల్ అవుతుందా ? వివేకా హత్య మీద మాట్లాడితే పర్సనల్ ఎలా అవుతుంది. గంగవరం పోర్టు అమ్మేశారు అంటే పర్సనల్ అవుతుందా ? సోషల్ మీడియా లో సైతాన్ సైన్యం గురించి మాట్లాడితే పర్సనల్ అవుతుందా?"దీనికి వైసీపీ నేతల సమాధానం చెప్పాలి. జగన్ ప్రజల్లో విశ్వసనీయత కోల్పోయారని వ్యాఖ్యానించారు. ఏపీసీసీ అధ్యక్షురాలుగా%ొ% ప్రభుత్వం, నేతల వైఫల్యాలను ఎత్తి చూపడం తన విధి అని కామెంట్స్ చేశారు. ఇది కూడా పర్సనల్ అని అంటే... ఎలా ? అని వ్యాఖ్యానించారు.

.......



# సుఖ్‌బీర్ సింగ్ బాదల్ పై హత్యాయత్నం

## గోల్డెన్ టెంపుల్ వద్ద కాల్పులు

## భద్రతా సిబ్బంది అప్రమత్తతతో తృటిలో తప్పిన ప్రాణాపాయం

**గుర్దాస్‌పుర్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

పంజాబ్ మాజీ ఉపముఖ్యమంత్రి, శిరోమణి అకాలీ దళ్ అధ్యక్షుడు సుఖ్‌బీర్‌సింగ్ బాదల్‌పై కాల్పులు జరిగాయి. మతపరమైన శిక్ష అనుభవించేందుకు స్వర్ణ మందిర్ చేరుకున్న సమయంలో ఓ దుండగుడు బాదల్‌పై కాల్పులు జరిపాడు. పక్కన నిలుచున్న భద్రతా సిబ్బంది అప్రమత్తతతో తృటిలో బాదల్ ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. నిందితుడికి ఖలీస్థాన్ ఉగ్రముఠాతో సంబంధాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.శిక్షలో భాగంగా స్వర్ణ దేవాలయ ప్రవేశద్వారం వద్ద సుఖ్‌బీర్ చక్రాల కుర్చీపై కూర్చొని సేవాదార్ (కాపలాదారుడు)గా ఉండగా ఓ వృద్ధుడు ఆయన దగ్గరకు వచ్చాడు. కొన్ని అడుగుల దూరంలోనే ఉన్న అతడు ప్యాంట్ జేబులోంచి తుపాకీ తీసి సుఖ్‌బీర్‌పై కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. ఇంతలోనే సుఖ్‌బీర్ పక్కన నిలుచున్న భద్రతా సిబ్బంది దుండగుడి అనుమానాస్పద కదలికలను పసిగట్టారు. తుపాకీ తీసి కాల్చే లోపే దుండగుడిని పక్కకు తోసేశారు. దీంతో తుపాకీ గురితప్పి ఆ తూటా సుఖ్‌బీర్ పక్కనున్న గోడకు తగిలింది. దీంతో సుఖ్‌బీర్‌కు ఎలాంటి హాని జరగలేదు. సుఖ్‌బీర్‌పై కాల్పులు జరిపిన నిందితుడిని వెంటనే బంధించారు. గుర్దాస్‌పుర్ జిల్లాకు చెందిన నరేన్ సింగ్‌గా గుర్తించారు. అతడికి ఖలిస్థానీ ఉగ్రముఠా బబ్బర్ ఖల్సాతో సంబంధాలున్నట్లు పోలీసులు తెలిపారు. 2004లో బురేల్ జైల్-బ్రేక్ కేసులో ఇతడి హస్తం ఉందని, ఆ ఘటనలో నలుగురు బబ్బర్‌ఖల్సా ముఠా సభ్యులు జైలు నుంచి తప్పించుకున్నారని వెల్లడించారు.

బుధవారం దాడిని ఆపింది రిష్‌పాల్ సింగ్, జస్బీర్‌సింగ్, పర్మీందర్ సింగ్ అనే పోలీసులని అమృత్‌సర్ సీపీ గుర్‌ప్రీత్ సింగ్ భుల్లర్ తెలిపారు. సకాలంలో వారు అప్రమత్తమయ్యారని అభినందించారు. మత విశ్వాసాల కారణంగా స్వర్ణమందిర్ ప్రాంగణంలో పోలీసులను యూనిఫాంలో మోహరించేందుకు అనుమతి లేదని సీపీ వివరించారు. శిరోమణి అకాలీదళ్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో సుఖ్‌బీర్ సింగ్ బాదల్ మతపరమైన తప్పిదాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. సుఖ్?బీర్ సింగ్ బాదల్ సహా ఆయన అనుచరులు 2007-2017 మధ్య అధికారంలో ఉన్న సమయంలో తప్పులు, మతపరమైన దుష్ప్రవర్తనకు పాల్పడ్డారని ఆగస్టులో అకాల్ తఖ్త్ తేల్చింది. ఈ విషయంలో పార్టీ చీఫ్ సుఖ్‌బీర్‌ను దోషిగా తేల్చింది. సేవకుడిగా అమృత్‌సర్?లోని స్వర్ణదేవాలయంలో పాత్రలు, బూట్లు శుభ్రం చేయాలని ఆదేశించింది. మంగళవారం తొలిరోజు ఆ శిక్షను సుఖ్‌బీర్ అనుభవించారు. రెండోరోజు శిక్ష అనుభవించేందుకు స్వర్ణమందిర్ వెళ్లారు. మెడలో తప్పు చేసినట్లు రాసి ఉన్న పలకను ధరించి ద్వారం వద్ద కూర్చున్న కొంతసేపటికే ఈ ఘటన జరిగింది.



# ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుక ఇదే..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు మరో భారీ శుభవార్త చెప్పను న్నారు. సంక్రాంతి కానుకగా మరో సంచలన పథకాన్ని అమలు చేయబోతున్నట్లు తెలుస్తోంది. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న ప్రతి సారీ సంక్రాంతి వచ్చిందంటే చాలు రాష్ట్ర ప్రజలకు ఏదో ఒక రూపంలో కానుకలు అందించేవారు. అయితే ఈ సారి భారీ మెజారిటీతో అధికారం చేపట్టిన కూటమి మరికొద్ది రోజుల్లో రానున్న సంక్రాంతికి ఎటువంటి కానుకలు ఇవ్వనుందో అని ప్రజలలో లోనూ ఆసక్తి నెలకొంది.కొన్ని రోజులుగా రాష్ట్ర ప్రజలు కూటమి మేనిఫెస్టోలో ఉన్న వాటిని ఎప్పుడెప్పుడు అమలు చేస్తారా అని ఎదురు చూస్తున్నారు. తాజాగా సీఎం చంద్రబాబు దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేశారు.ఈ తరుణంలో వచ్చే సంక్రాంతికి ఏ పథకాన్ని సీఎం చంద్రబాబు సర్కార్ అమలు చేయబోతోందోనని ప్రజలు వేయి కళ్లతో చూస్తున్నారు. అయితే గతంలో కూటమి సర్కార్ ఆగస్టు 15వ తేదీ నుంచి రాష్ట్రంలోని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేస్తుందనే ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం దీనికి సంబంధించి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ పథకాన్ని సంక్రాంతి కానుకగా రాష్ట్రంలో అమలు చేస్తే మహిళలకు మేలు జరిగే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఈ పథకాన్ని సంక్రాంతి నుంచి ప్రారంభించే యోచనలో ఉన్నట్లు సమాచారం. అయితే ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి ప్రకటన చేయలేదు.మరోవైపు ఈ పథకానికి సం బంధించి ప్రభుత్వం ఇప్పటికే పక్క రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణలో ప్రత్యేక బృందాల ద్వారా అధ్యయనం చేసి డీటెయిల్డ్ రిపోర్ట్ తయారు చేసినట్లు తెలుస్తోంది. ఈ పథకాన్ని అమలు చేయడా నికి కావాల్సిన విధివిధానాలు, ఏ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించాలి, ఆర్టీసీపై పడే భారం, రాష్ట్ర ఖజానాపై పడే భారాలపై అధికారులు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందించినట్లు సమాచారం.రాష్ట్రంలోని పలువురు మంత్రులు ఇదివరకే ఈ పథకాన్ని త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. త్వరలోనే ఈ పథకానికి కావాల్సిన, అవసరమైన నిధులు,



కేటాయిం చాల్సిన బస్సులు వంటి వాటిపై ఆర్టీసీ అధికారులతో ప్రభుత్వం చర్చలు జరిపే అవకాశం ఉంది. అయితే సంక్రాంతికి కూటమి సర్కార్.. ఉచిత బస్సు పథకం మే కాకుండా తల్లికి వందనం, 18 ఏళ్లు నిండిన మహిళలకు రూ.1,500 ఆర్థిక సాయం పథకాల్లో ఏదో ఒకదానిని అమలు చేసే అవకాశం ఉంది. ఈ పథకాల అమలుపై ప్రభుత్వం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. వీలైనంత త్వరగా ప్రభుత్వం వీటిని అమలు చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఎందుకంటే ఈ పథకాలు అమలోకి వస్తే రాష్ట్ర ప్రజలకు భారీ లబ్ధి చేకూరనుంది.

# వణికిన గద్దెలు

## 7.27 గంటలకు స్వల్పంగా కంపించిన భూమి

**ములుగు, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

సమ్మక్క-సారక్క గద్దెలు వణికిపోయాయి. బుధవారం ఉదయం మేడారంలో ఆ తల్లులు గద్దెలపై ఉన్న ఇనుప గ్రిల్స్ కూడా ఉగిపోయాయి. ములుగు జిల్లాలో ఇవాళ ఉదయం 7.27 నిమిషాలకు భూమి కంపించిన విషయం తెలిసిందే. రిక్టర్ స్కేలుపై 5.3 తీవ్రతతో భూమి కంపించింది. సారక్క గద్దె వద్ద ఉన్న కెమెరాకు .. భూ ప్రకంపనలు చిక్కాయి. భూమి ప్రకంపించిన సమయంలో గద్దె వద్ద ముగ్గురు ఉన్నారు. ఓ వ్యక్తి గద్దె వద్ద కూర్చుని పూజ చేస్తుండగా, మరో వ్యక్తి అతని సమీపంలో నిలబడ్డారు. ఓ మహిళ కూడా ఆ గద్దె వద్దే ఉన్నది. భూమి కంపిస్తున్న సమయంలో.. ఆ ముగ్గురూ కొంత ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో వాళ్లకు అర్థం కాలేదు. కొద్ది సేపు అటూ ఇటూ చూశారు. తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో.. గద్దెల చుట్టు ఉన్న గ్రిల్స్ ఊగినట్లు సీసీకెమెరాల ద్వారా స్పష్టమైంది. కెమెరాలు వణికిపోవడంతో.. అక్కడ భూమి కంపించినట్లు అర్థమైంది.






# ఇక పిల్లాడికి పెళ్లవుతుందా? మారుతున్న అమ్మాయిల ఆలోచనలు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఎనబయ్యో దశకం వరకు మగపిల్లలకి పెళ్లి కావాలంటే కనీసం ప్రభుత్వ ఉద్యోగమో, టీచరు లేదా బ్యాంక్ జాబో ఉండాల్సిన పరిస్థితి. దాంతో పాటూ అబ్బాయిల వైపు నుంచి కట్నకానుకల డిమాండ్స్ ఎలాగూ ఉంటాయి. అదే తొంబైల తర్వాత గాలి అమెరికా వైపుకు వీయడం మొదలు పెట్టింది. అమ్మాయిల ఆలోచనల్లో ఇండియాలోనే ఉండే పెద్ద ఉద్యోగం వాడికంటే అమెరికా భర్త అయితే బాగుంటుందని కోరుకోవడం ఎక్కువయ్యింది. దాంతో ఎన్నారై మ్యాచ్‌లకు గిరాకీ పెరిగింది. కట్నాలు కూడా దానికి తగ్గట్టే ఉండేవి. క్రమంగా రోజులు మారుతూ వచ్చాయి. గల్లీకొ పిల్లడు అమెరికాలో ఉండడం వల్ల, కేవలం ఎన్నారై స్టాటస్ కాకుండా, అబ్బాయికి ఆస్తిపాస్తులుం టేనే పెళ్లికి రెడీ అంటున్నారు అమ్మాయిలు. అబ్బాయిల సంఖ్య పెరిగి, అమ్మాయిల సంఖ్య తగ్గడంతో కట్నాల డిమాండ్స్ కూడా తగ్గుతూ వచ్చాయి. 'మంచి అమ్మాయి దొరికితే చాలు.. కట్నాలక్కర్లేద'నే రోజులు వచ్చాయి. దాంతో అమ్మాయిలకే డిమాండ్ పెరిగింది. కట్నాలు డిమాండ్ చేసే అబ్బాయిలు తగ్గారు. తెలియని వాళ్లకి ఇది ఆశ్చర్యంగా అనిపించవచ్చు. కానీ, అబ్బాయిల పెళ్లిళ్ల కోసం వధువుని వెతుక్కుంటూ మ్యాట్రిమోనీ సైట్లల్లో తొంగిచూసే తల్లిదండ్రు లకి కళ్లు బయర్లు కమ్ముతున్నాయి. తమ కొడుకు అమెరికాలో హెచ్ 1 బి మీద ఉంటూ ఉద్యోగం చేసుకుంటున్నాడని చెబితే చాలు అమ్మాయిలు క్యూ కడతారు అనుకునే వాళ్లకి చుక్కెదురవుతోంది. కేవలం అమెరికా ఉద్యోగం సరిపోదంటున్నారు అమ్మాయిలు. ఫ్యామిలీ ఫైనాన్షియల్ స్టాటస్ లోనూ, చదువులోనూ, అందచందాల్లోనూ జస్ట్ యావరేజ్ అనిపించే అమ్మాయిలు అమెరికాలోనూ, ఇండియాలోనూ సొంత ఇళ్లు ఉండాలంటున్నారు. లేదా కనీసంలో కనీసం 10-15 ఎకరాల పొలమైనా ఉండాలట. ఈ తరహా అమ్మాయిల తల్లిదండ్రుల్లో చాలామందికి సొంత ఫ్లాట్ కూడా ఉండట్లేదన్నది ఇక్కడ కఠిన వాస్తవం. అబ్బాయిల తల్లిదండ్రులు నచ్చిన సంబంధం కోసం ఒక ఏడాది కాలయాపన చేసి వెనక్కి వచ్చి చూస్తే ఈ రకం అమ్మాయిల్లో సగం మందికి పెళ్లిళ్లు కుదిరిపోతున్నాయి. అంటే వాళ్లకి కావాల్సిన వరులు దొరికేస్తున్నారని అనుకోవాలి.ఇక కొద్దో గొప్పో ఆస్తి ఉండి, అందచందాలు కూడా ఉంటే ఇక ఆ అమ్మాయిల కోరికలు అన్నీ ఇన్నీ కావు. పదుల కోట్లల్లో ఆస్తులు, విల్లాలు, అమెరికాలో టాప్ యూనివెర్సిటీ బ్యాక్‌గ్రౌండ్ ఉండి టాప్ లెవెల్లో జాబ్ ఉన్న అబ్బాయిలు మాత్రమే కాకుండా, కచ్చితంగా గ్రీన్ కార్డ్ వాళ్లు కావాలని కోరుకుంటున్నారు. ఆ రేంజ్ అబ్బాయిలు కూడా ఇలాంటి వాళ్ల కోసం వెతుక్కుని వచ్చి పోటీ పడి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. లవ్ మ్యారేజీలైతే ఓకే కానీ, పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకోవాలంటే ఆ పెద్దలకి చుక్కలు కనిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు పరిస్థితి



మరీ కఠినంగా మారుతోంది. ట్రంప్ ప్రమాణస్వీకారం తర్వాత అమెరికాలో సీన్ మారుతోంది. హెచ్ 1 బి శాశ్వతంగా ఎత్తేస్తున్నాడని టాక్. అలాగే టాప్ యూనివర్సిటీల్లో సీట్ పొంది మెరిట్లో పాసైన విద్యార్థులకి మాత్రం సత్వరం గ్రీన్ కార్డ్ ఇచ్చేస్తానంటున్నాడు. అంటే వాళ్లకి తప్ప ఎ-క్లాస్ అమ్మాయిలు దొరికే పరిస్థితి ఉండదు ఇండియన్ మ్యారేజ్ మార్కెట్లో. క ఇందాక చెప్పుకున్న యావరేజ్ అమ్మాయిల పరిస్థితి కూడా మారనుంది. వాళ్ల కోరికలు తగ్గించుకోవాల్సిన పరిస్థితి రాబోతోంది. ఎన్నారై సంబంధాలే కావాలంటే కుదరదు. ఎందుకంటే హెచ్ 1 బి లేకపోతే ఎన్నారై పెళ్లికొడుకులే తగ్గిపోతారు కాబట్టి. ఉన్నంతలో ఇండియాలోనే పెద్ద ఉద్యోగం, మంచి సంపాదన ఉన్నవాళ్లని వెతుక్కోవచ్చు. అమ్మాయిల్లో ఈ కాంప్రమైజ్ వల్ల అబ్బాయిలకి పెళ్ళిళ్లు ఈజీగా అవుతాయా అంటే చెప్పలేం. ఎందుకంటే మారిన సినారియోలో ఇండియాలో నిరుద్యోగులు పెరిగే అవకాశాలున్నాయి. కొద్దో గొప్పో ఉద్యోగాలుంటేనే పరిస్థితి కష్టంగా ఉంటే, ఇక ఉద్యోగం లేని అబ్బాయిల్ని చేసుకునేదెవరు? ఆస్తులుంటే కాస్త పర్వాలేదనుకోవాలి. అందుకే ఈ పరిస్థితిని దాటాలంటే అమెరికాని వదిలేసి మరో దేశాన్ని వెతుక్కోవాలేమో భారతీయ యువకులు. అలా అనుకుందామనుకున్నా అమెరికా తర్వాత డిమాండ్ ఉన్న దేశం కెనెడా. అక్కడ జాబ్ మార్కెట్ అమెరికా అంత స్ట్రాంగ్ కాదు. ఆ తర్వాత యూకే. అది ఆల్రెడీ ఇబ్బందుల్లో ఉంది. అసలక్కడ చదివిన ఏ భారతీయుడైనా తిరిగి ఇంటికొస్తున్నాడే తప్ప అక్కడ జాబ్ పొందడం చాలా కష్టంగా ఉంది. ఇక మిగిలింది ఆస్ట్రేలియా. అక్కడ కూడా జాబ్ వీసాలు కఠినమయ్యాయి. మరి ఎప్పటికప్పుడు పెరిగిపోతున్న భారతీయ యువ జనాభాకి ప్రపంచంలో మంచి చోటెక్కడ అనేది ప్రశ్న. దీనికి కాలమే సమాధానం చెప్పాలి.

# చెక్‌పోస్టులలో ఏసీబీ అధికారుల తనిఖీలు

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

రాష్ట్రంలోని పలు చెక్‌పోస్టుల్లో ఏసీబీ అధికారులు తనిఖీలు నిర్వహించారు. పలు చెక్‌పోస్టుల్లో 7 ఏసీబీ బృందాలు సోదాలు నిర్వహించాయి. లెక్కలు చూపని నగదును ఏసీబీ బృందాలు సీజ్ చేశాయి. విష్ణుపురం చెక్‌పోస్టులో రూ. 86,500, భోరజ్(ఆదిలాబాద్) చెక్‌పోస్టులో రూ. 62,500, అలంపూర్ చెక్‌పోస్టులో రూ. 29,200 సీజ్ చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఈ చెక్‌పోస్టుల్లో అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.



# నరేందర్‌రెడ్డి క్వాష్ పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబర్ 4తెలుగు వెలుగు :**

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. లగచర్ల దాడి ఘటనలో ఏ1గా ఉన్న పట్నం నరేందర్ రెడ్డి.. కొడంగల్ కోర్టు రిమాండ్ విధించడాన్ని సవాలు చేస్తూ హైకోర్టులో ఇటీవల పిటిషన్ వేశారు. లగచర్ల ఘటనలో తనపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరారు. పట్నం నరేందర్ రెడ్డి పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు దాన్ని తిరస్కరించింది. బెయిల్ పిటిషన్‌పై కింది కోర్టు విచారణ జరిపి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.



# ఢిల్లీలో మెరుగుపడుతున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

గత కొన్ని రోజులుగా తీవ్ర వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయిన ఢిల్లీ వాసులకు కాస్త ఉపశమనం లభించింది. రాజధాని ప్రాంతంలో బుధవారం గాలి నాణ్యత కాస్త మెరుగుపడింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి డేటా ప్రకారం.. బుధవారం ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 211గా నమోదైంది. దీన్ని మోడరేట్ కేటగిరీ కింద సూచిస్తారు. కాగా, 20 రోజుల క్రితం ఢిల్లీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 500 మార్క్‌ను తాకి ప్రమాదకర స్థాయిలో నమోదైన విషయం తెలిసిందే. ఆ తర్వాత కాస్త తగ్గుతూ వచ్చింది. ఈ వారం మరింత తగ్గుముఖం పట్టింది. ఆదివారం 285, సోమవారం 273గా నమోదైన ఏక్యూఐ లెవల్స్.. మంగళవారం 268 వద్ద నిలిచిన విషయం తెలిసిందే. ఇవాళ ఇంకాస్త మెరుగుపడటంతో రాజధాని వాసులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరోవైపు ఢిల్లీలో ఇవాళ కనిష్ట ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యాయి. సీజన్ సగటు కంటే 2.5 డిగ్రీలు ఎక్కువగా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ తెలిపింది. ఇవాళ ఉదయం 8:30 గంటల సమయంలో ఢిల్లీలో తేమ స్థాయి 68 శాతంగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు దాదాపు 27 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. గాలి నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు.



# కొల్లాం జిల్లాలో రోడ్డు ప్రమాదం

## బస్సును ఢీకొట్టిన లారీ.. ఒకరి మృతి

**తిరువనంతపురం, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

కేరళ రాష్ట్రం కొల్లాం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. శబరిమల భక్తులతో వెళ్తున్న బస్సును లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. డజను మందికిపైగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం తెల్లవారుజామున 3:45 గంటల ప్రాంతంలో ఆర్యన్‌కావు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అతి వేగంగా వెళ్తున్న లారీ.. బస్సును బలంగా ఢీ కొట్టింది. దీంతో బస్సు రోడ్డు పక్కన 40 అడుగుల లోతులోకి పడిపోయింది. ఈ ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోయారు. మృతుడు సేలంకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఈ ప్రమాదంలో చిన్నారులు, వృద్ధులు సహా మొత్తం 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుల్లో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.



# కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై వైసీపీ పోరుబాట

## కార్యాచరణ ప్రకటించిన వైఎస్ జగన్

## రైతుల సమస్యలు, కరెంట్ ఛార్జీలపై పోరుబాట

## జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు

## డిసెంబర్ 11న రైతు సమస్యలపై ర్యాలీలు

## కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేత

## ఆరు నెలల పాలనలో అన్నింటా విఫలమైన ప్రభుత్వం

## మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపణ

## తాడేపల్లి వైసీపీకార్యాలయంలో నాయకులతో సమావేశం

**అమరావతి:తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ పోరాటానికి సిద్ధమైంది. ఆరు నెలల పాలనతో కూటమి సర్కార్ అన్ని విభాగాలలో వైఫల్యం చెందిందన్న ఏపీ మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైసీపీ పోరుబాట కార్యాచరణను ప్రకటించారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ జగన్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ పోరుబాట కార్యాచరణ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలు, కరెంట్ ఛార్జీలు, ఫీజు రీయింబర్స్ మెంట్?పై పోరాటం చేయాలని వైసీపీ శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 11న రైతు సమస్యలపై ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వనున్నారు. రూ.20 వేల పెట్టుబడి సహాయం, ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని కూటమి సర్కార్ ను డిమాండ్ చేయనున్నారు. ఉచిత పంటల బీమా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి.. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు తక్షణం ఉపసంహరించుకోవాలని జగన్ డిమాండ్ చేయనున్నారు. కరెంట్ ఛార్జీల పెంపు సమస్యపై సంబంధిత కార్యాలయాలకు ప్రజలతోపాటు ర్యాలీగా వెళ్లి విజ్ఞాపన పత్రాలు వైసీపీ అందించనుంది. జనవరి 3న ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని విద్యార్థులతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం






# పెద్దపల్లిలో ముందస్తు అరెస్టు

**హైదరాబాద్, డిసెంబర్ 4తెలుగు వెలుగు :**

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో ముందస్తు అరెస్టులు చేస్తున్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్‌తో పాటు మరో 20 మందిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పెండింగ్ బిల్లులపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే ముఖ్యమంత్రి పర్యటనను అడ్డుకుంటామని తాజా మాజీ సర్పంచ్‌ల జేఏపీ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జేఏసీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌తో పాటు మరో 15 మందిని అరెస్టు చేశారు. అలాగే బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ కొయ్యాడ సతీశ్‌తో పాటు మరో 20 మంది విద్యార్థి నాయకులను పెద్దపల్లిలో అరెస్టు చేశారు. రామగుండంలో పలువురు బీఆర్ఎస్ కార్పొరేటర్లను అరెస్టు చేశారు.

# ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు సేకరణ

## హైడ్రా మరో కీలక నిర్ణయం

## వచ్చే ఏడాది నుంచి ప్రారంభం

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్త ఏడాదిలో ప్రతి సోమవారం బుద్ధభవన్‌లో ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోనున్నారు. చెరువులు, పార్కులు, నాలాల ఆక్రమణలపై ఫిర్యాదులు ఇవ్వొచ్చని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. నగరంలో చెరువుల సంరక్షణ కోసం కొంత మందికి ఇబ్బంది అయినా, కఠిన నిర్ణయాలు తప్పవని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మంగళవారం (నవంబర్ 03) పేర్కొన్నారు. హైదరాబాద్ హైటెక్స్‌లో జరిగిన జియో స్మార్ట్ ఇండియా రెండో సదస్సులో మాట్లాడిన ఆయన, జియో సైన్స్ ప్రతి ఒక్కరి జీవితంలో భాగమైందని తెలిపారు. పారిశ్రామిక రంగాలతో పాటు ప్రభుత్వాలకు స్పెషియల్ టెక్నాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని వివరించారు. శాటిలైట్ మ్యాప్ డేటా బేస్ ద్వారా చెరువులను గుర్తించి హైడ్రా వాటిని కాపాడుతుందని, దాని ద్వారానే ఆక్రమణలను గుర్తించి తొలగిస్తున్నట్లు తెలిపారు. నాళాలు ఆక్రమణకు గురై వాటి మధ్య ఇంటర్ కనెక్టివిటీ పోయి వ్యర్థ జలాలు చెరువులో కలుస్తున్నాయని వివరించారు.



# బొటానికల్ గార్డెన్‌లో ఎకో టూరిజం ప్రాజెక్టు

## 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు

## ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. ఎలక్ట్రికల్ వాహనంలో సందర్శించిన సీఎంలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనను పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన %-% ప్రజా విజయోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈ క్రమంలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో కోట్ల విజయ భాస్కర్ రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో పలు ఎకో టూరిజం ప్రాజెక్టులను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. దీంతో పాటు బొటానికల్ థీమ్ పార్కులు, వర్చువల్ వైల్డ్ లైఫ్ సఫారీ, ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా ప్రకృతి అందాలు చెంతకు తెచ్చే అద్భుతమైన వృక్ష పరిచయ కేంద్రాన్ని సీఎం రేవంత్ ప్రారంభించారు. అదే విధంగా అటవీ పర్యావరణహిత అభివృద్ధి కార్యాలయానికి శంకుస్థాపన చేశారు. కొత్తగూడెం, పాల్వంచ డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీస్ కాంప్లెక్స్‌ను వర్చువల్‌గా సీఎం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ విజయలక్ష్మి, కోదండరెడ్డి పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. బొటానికల్ గార్డెన్ వచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి కొండా సురేఖ, పలువురు ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. బొటానికల్ గార్డెన్‌ను సందర్శించేందుకు వచ్చిన



పాఠశాల విద్యార్థులను సీఎం పలకరించి కరచాలనం చేశారు.దేశంలో తొలిసారిగా సందర్శకులు, విద్యార్థులను ఆకర్షించాలన్న లక్ష్యంతో ఏర్పాటైన పర్యావరణహిత వృక్ష పరిచయ క్షేత్రంలో 75 రకాల థీమ్ పార్కులు ఏర్పాటు చేశారు. ఈ వృక్ష పరిచయ క్షేత్రంలో సీతాకోక చిలుక వనం, బతుకమ్మ వనం, నౌక వనం, రంగు రంగుల ఆకుల వనం, సూచిక వనం థీమ్ పార్కులు ఆకట్టుకున్నాయి.మద్దివనం, సౌందర్య వనం, అక్షర వనం, వంటింటి వనం, పచ్చి ఎరువుల వనం, అల్ఫా బీట్ వనం, భోజపత్ర వనం థీమ్ పార్కులు చూడముచ్చటగా ఉన్నాయి. మనం నిత్య జీవితంలో మనం ఉపయోగించేవి కావడం ప్రత్యేకత ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్వయంగా వృక్ష పరిచయ క్షేత్రంలో ఎలక్ట్రికల్ వాహనంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిరగడంతో పాటు వృక్ష పరిచయ క్రేత్రంలో థీమ్ పార్కులు సీఎం రేవంత్ రెడ్డి సందర్శించారు.

# రాజకీయ దురుద్దేశంతో ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 1వ తేదీన పోలీసులు 120(బి), 386, 409,506 సెక్షన్ల కింద, అలాగే రెడ్?విత్?? 34, ఐటీ యాక్ట్? కింద కేసు నమోదు చేశారు.ఈ నేపథ్యంలో పోలీసులు తప్పుడు కేసు నమోదు చేశారని హరీశ్?రావు తన పిటిషన్‌లో పేర్కొన్నారు. గత రెండు దశాబ్దాలుగా రాజకీయంగా కీలకంగా వ్యవహరించడంతోపాటు 2014 నుంచి 2023 వరకు రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పాత్ర పోషించారని పిటిషనర్ తరఫు న్యాయవాది పిటిషన్‌లో పేర్కొన్నారు. రాజకీయ కక్ష్యల కారణంగానే హరీశ్?రావుపై ఫిర్యాదు చేశారని, పోలీసులు కూడా తగిన సాక్ష్యాధారాలు సేకరించకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. పోలీసులు తదుపరి చర్యలు తీసుకోకుండా, అరెస్ట్ చేయకుండా స్టే విధించాలని మధ్యంతర అప్లికేషన్‌లో కోరారు. 2021 మార్చిలో పంజాగుట్ట నాగార్జున సర్కిల్‌లో ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్?ను ఏర్పాటు చేశానని హరీశ్?రావుపై ఫిర్యాదు చేసిన గదగోని చక్రధర్?గౌడ్ చెప్పారు. ఈ నేపథ్యంలో రైతులను సేంద్రీయ వ్యవసాయం వైపునకు మళ్లించే దిశగా ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఏర్పాటు చేశానని తెలిపారు. గతేడాది కూడా రైతు కుటుంబాలకు చెందిన 150 మంది వితంతులకు రూ.లక్ష చొప్పున నగదును పంపిణీ చేశానని తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యేతో సహా ఏ ఇతర నేతలను ఆహ్వానించలేదని చెప్పారు. ఇలాంటి సేవా కార్యక్రమాలతో తనకు మంచి పేరు వస్తుందనే స్థానిక ఎమ్మెల్యే అప్పటి మంత్రి అయిన హరీశ్?రావు తనపై కక్ష పెంచుకున్నారని గదగోని చక్రధర్?గౌడ్ వెల్లడించారు. అప్పటి నుంచి హరీశ్?రావు, అయన అనుచరుల నుంచి బెదిరింపులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు ఆపకపోతే చంపేస్తామని బెదిరించారని వివరించారు. ఎన్నికల సమయంలో తనతోపాటు తన కుటుంబసభ్యులు, మిత్రుల కదలికలపై కూడా నిఘా ఉంచారని, తమ ఫోన్లను సైతం ట్యాపింగ్? చేశారని ఫిర్యాదులో వివరించారు.

## పీఎస్ఎల్వీ సీ59

# ప్రయోగం వాయిదా

మొదటి పేజీ తరువాయి

నిజానికి ఇవాళ సాయంత్రం 4.06 గంటలకు పీఎస్ఎల్‌వీ-సీ59 రాకెట్ ద్వారా ఈ ప్రయోగాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ సాంకేతిక లోపంతో ప్రయోగాన్ని వాయిదా వేశారు. ప్రోబా-3 మిషన్‌లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్‌క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్‌క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉచిత విద్యుత్

## 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పై దుష్ప్రచారం

## మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపాటు

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**



ఎస్సీ, ఎస్టీలకు అందించే ఉచిత విద్యుత్‌పై అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ప్రతి నెల 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 15,17,298 ఎస్సీ కుటుంబాలకు, 4,75,557 ఎస్టీ కుటుంబాలకు ఉచిత విద్యుత్ ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వంపై బురద చల్లేలా ఉచిత విద్యుత్‌పై చేస్తున్న దుష్ప్రచారాన్ని దళిత, గిరిజన సోదరులు నమ్మవద్దని కోరారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ వినియోగానికి 200 యూనిట్లు కటాఫ్ గా ఈ పథకాన్ని ఎప్పటి నుంచో అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. దళిత, గిరిజనులకు ఉచిత విద్యుత్ పథకాన్ని మొదటిసారిగా టీడీపీ ప్రభుత్వమే అమలు చేసిందని గుర్తుచేశారు. 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగానికి ఎస్సీ, ఎస్టీలందరూ అర్హులనని స్పష్టం చేశారు. ఈ పథకం విధివిధానాలపై లబ్ధిదారుల్లో ఎవరికైనా అనుమానాలు ఉంటే 1912కు కాల్ చేసి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు.గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అంధకారంలోకి నెట్టిందని మంత్రి రవి కుమార్ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని తిరిగిగాడిన పెట్టేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అర్హులైన ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ ఉచిత విద్యుత్ పథకానికి సంబంధించి కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. అల్పాదాయ వర్గాలకు అమలు చేస్తున్న ఉచిత విద్యుత్ పథకానికి అడ్డంకులు సృష్టించేందుకు కొందరు అపోహలను ప్రచారం చేస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం దళిత, గిరిజనుల కోసం అమలు చేస్తున్న పథకాలు చూసి నిరాశతో వైసీపీ తన అనుబంధ మీడియాను అడ్డం పెట్టుకుని తప్పుడు రాతలు రాయిస్తుందని మంత్రి గొట్టిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం పూర్తిగా అవాస్తమని, లబ్దిదారులు కంగారు పడాల్సిన అవసరం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక కొత్తగా 10547 మంది లబ్దిదారులకు ఉచిత విద్యుత్ పథకానికి అర్హత సాధించారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఆరు అంచెల కోత విధానం వల్ల అర్హులైన చాలా మంది సంక్షేమ

## గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక

# చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

మొదటి పేజీ తరువాయి

దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వీ దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ఎఫ్ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

# కౌశిక్ రెడ్డిపై పోలీస్ అధికారి ఫిర్యాదు

మొదటి పేజీ తరువాయి

అయితే తన ఫిర్యాదును స్వీకరించిన తర్వాత వెళ్లాలని కౌశిక్ రెడ్డి పట్టుబట్టారు. అయితే తనకు అత్యవసర పని ఉందని, తిరిగి వచ్చాక ఫిర్యాదును స్వీకరిస్తానని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో ఎమ్మెల్యే విధులకు ఆటంకం కలిగించారని, తమపై ఆగ్రహం వ్యక్తం చేశారని ఇన్స్‌పెక్టర్ తెలిపారు. సీఐ పని మీద వెళ్తుండగా ఆయన కారును బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకొని నినాదాలు చేశారు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో సీఐ వచ్చి వినతిపత్రం తీసుకున్నారు. దీంతో పోలీసులు ఫిర్యాదు చేశారు.

# పుష్ప2 ను అడ్డుకుంటాం

## అల్లు అర్జున్‌కి జనసేన హెచ్చరిక

**అమరావతి,డిసెంబర్ 4 తెలుగు వెలుగు :**

ఇంట గెలిచి.. రచ్చ గెలవాలి తరచూ పెద్దలు చెప్పే సామెత. చాలామంది ఇంట గెలుస్తారు.. బయట ఓడిపోతారు. స్టయిలిష్ స్టార్ అల్లు అర్జున్ విషయంలో అదే జరుగుతుందా? మెగా ఫ్యామిలీకి క్షమాపణలు చెప్పకుంటే పుష్ప2 మూవీని అడ్డుకుంటామని ఓపెన్ ఛాలెంజ్ విసిరారు జనసేన నేత. పుష్ప 2 మూవీ విడుదలకు కొద్దిగంటలకు ముందు జనసేన నుంచి స్ట్రాంగ్ వార్నింగ్ వచ్చింది. అల్లు అర్జున్ మెగా ఫ్యామిలీకి క్షమాపణలు చెప్పకపోతే పుష్ప 2 సినిమాను అడ్డుకుంటామన్నది అందులోని సారాంశం. మెగా ఫ్యామిలీని యావత్ ప్రపంచమే ఇష్ట పడుతుందని, నువ్వు ఒక్కడివే వారికి వ్యతిరేకంగా ఉంటున్నావని మండిపడ్డారు గన్నవరం జనసేన నేత చలమలశెట్టి రమేష్ బాబు. కొద్దిరోజులుగా అల్లు అర్జున్ వ్యవహారశైలి.. జన సైనికులు, మెగా ఫ్యామిలీకి చాలా బాధ కలిగించిందన్నారు. విపక్ష నేతలు మాట్లాడితే పట్టించుకోమన్నారు. తాను మెగా ఫ్యామిలీ అభిమాని అని, ఆ కాంపౌండ్‌లో పెరిగానని చెప్పిన నీవు.. ప్రస్తుతం చేస్తున్నదేమిటని ప్రశ్నించారు. మెగాస్టార్ చిరంజీవి అడుగు జాడలో నడుస్తానని చెప్పిన బన్నీ, మాట మార్చడంపై కాసింత రుసరుసలాడారు. మెగా ఫ్యామిలీకి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక అభిమానం ఉందన్నారు. మెగా ఫ్యామిలీకి వ్యతిరేకంగా మొన్నటి ఎన్నికల్లో పని చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెగా ఫ్యామిలీకి క్షమాపణలు చెప్పకుంటే పుష్ప2 అడ్డుకుంటామని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు చలమలశెట్టి రమేష్ బాబు. ఒక్కసారి వెనక్కి వెళ్తే.. 2024 ఎన్నికల్లో నంద్యాల నుంచి వైసీపీ తరపున పోటీ చేసిన రవిచంద్ర కిషోర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం చేశారు అల్లుఅర్జున్. కూటమి వేవ్‌లో రవిచంద్ర ఓటమి పాలయ్యారు. ఈ వ్యవహారంపై అప్పట్లో తీవ్రదుమారం రేగింది. అల్లు-మెగా ఫ్యామిలీ మధ్య విభేదాలున్నాయంటూ వార్తలు జోరందుకున్నాయి. పిఠాపురం నుంచి జనసేన అధినేత పవన్ బరిలోకి దిగారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రచారంలో నిమగ్నమయ్యారు.మెగా ఫ్యామిలీకి చెందినవారంతా పిఠాపురంలో క్యాంపెయిన్ చేశారు. కానీ అల్లు అర్జున్ మాత్రం దూరంగా ఉంటూ వచ్చారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు ఆగ్రహంతో రగిలిపోయారు. పవన్ కల్యాణ్ అవేమీ పట్టించుకోలేదు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించింది. వైసీపీ కేవలం 11 సీట్లకు పరిమితమైంది. అప్పటి నుంచి జనసేన కార్యకర్తలు ఏదో విధంగా బన్నీపై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే ఉన్నారు.ఓ సందర్భంలో బెంగుళూరు వెళ్లిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు హీరోలు అడవులను కాపాడేలా సినిమాలు చేసేవారని, ఇప్పుడు అడవులను దోచుకు పోయేలా సినిమాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ఆనాటి నుంచి అల్లు- మెగా మధ్య మాటల యుద్ధం ముదురుతూనే ఉన్న విషయం తెల్సిందే. ఈ వ్యవహారానికి ఎప్పుడు ఫుల్‌స్టాప్ పడుతుందో చూడాలి.



Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690